# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 16 | నవంబర్ | 2024 | పేజీలు : 21


## ఐలోని మల్లన్న దేవస్థానం నందు జ్వాలాతోరణం

బోడ గుట్టపై అఖండ జ్యోతి



2 లో

ఈ నెల 19న హనుమకొండకు

# సీఎం రేవంత్ రెడ్డి రాక



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కాకతీయ ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ

హనుమకొండ,వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

దేవాదాయ, ధర్మాదాయ , అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల ను పరిశీలించిన కలెక్టర్లు, సిపి

2 లో





# కోటగుళ్ళలో కార్తీకం... కమనీయం



గణపేశ్వరాలయం కోట గుళ్ళలో ఘనంగా కార్తీక దీపోత్సవం

దీపోత్సవం లో పాల్గొన్న భక్తులు

11వేల దీపాలను వెలిగించిన కోటగుళ్ల పరిరక్షణ కమిటీ

భక్తులతో కిక్కిరిసిన గణపేశ్వరాలయం కోటగుళ్లు

2 లో



# గోవిందా.... గోవిందా...

బుగులోని జాతరకు పోటెత్తిన భక్తజనం

ప్రత్యేక ఆకర్షణంగా ప్రభ బండ్లు


స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే జిఎస్ఆర్

రేగొండ, నవంబర్15(మేజర్ న్యూస్ సూర్య) : ఎటు చూసినా భక్తి పరవశ్యమే. ఏ వైపున విన్న గోవింద నామస్మరణే. చెట్టు పుట్ట రాయిరప్ప దైవత్వాన్ని నింపుకున్నాయి. బుగులోని జాతర సందర్భంగా తిరుమలగిరి గుట్ట ఆధ్యాత్మికతను పులుముకున్నాయి. కొండపైకి చేరిన స్వామి వారి దర్శనం కోసం మిగతా 4లో..

# గర్భస్రావానికి గవాయి ఉన్న చర్యలు శూన్యం

- నోటీసు కి సమాధానం ఏం ఇచ్చారో..
- అనుమతుల ఆలస్యానికి నిర్లక్ష్యమే కారణమా..?
- టాబ్లెట్స్ ఎక్కడో వాడారు అనడం ఎంతవరకు సమంజసం..
- పోలీసు శాఖ వలె విచారణ చేయలేరా...?
- ఒకే శాఖలో కొరవడిన ఐకమత్యం
- తద్వారా విచ్చలవిడిగా గర్భస్రావాలు
- రెండో సారి సైతం తప్పించే ప్రయత్నం..!

4 లో





## జ్వాలా తోరణాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

అమ్మ వారిని దర్శించుకున్న అఘోరి

5 లో



## కోటగుళ్ళులో కార్తీకం... కమనీయం



గణపురం( రూరల్) నవంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: కార్తీకదీపం తోట గుళ్ళు జిగేల్ మన్నాయి వేల వెలుగుల కాంతుల్లో కోటగుళ్లు కనువిందు చేశాయి. భక్తులు కార్తీక కాంతులతో తన్మయత్వం పొందారు.మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకొని 11 వేల దీపాలను ఆలయంలో ఏర్పాటు చేసి వెలిగించడం జరిగింది. ఆలయంలో ఉదయం 5 గంటలకు గణపతి పూజ నిర్వహించిన అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు .ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు గంగాధర్,నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి మేడి జమ్మి మారేడు వృక్షాల వద్ద కూడా దీపాలు ప్రసాదాలు సమర్పించారు సాయంకాల సమయంలో 6 గంటలకు ఆలయంలో ఏర్పాటుచేసిన 11 వేల దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన 11 వేల దీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం మొత్తం దీపాల కాంతులతో ప్రకాశిస్తుండడంతో ఆలయానికి వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ , కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగి ఆనందం వ్యక్తం చేశారు

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖుల గణపేశ్వరాలయం కోటగులులో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని హనుమకొండ డిఎంహెచ్ ఓ డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ దంపతులు, భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి ఓ ఎస్ డి బోనాల కిషన్, భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు. భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మి దంపతులు ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లలితాదేవి రాజేశ్వర ప్రసాద్ దంపతులు మహిళలకు వాయినాలు సమర్పించారు. దీపోత్సవ కార్యక్రమం సుమారు మూడు గంటల పాటు కొనసాగింది.



## ఈ నెల 19న హనుమకొండ కు

# సీఎం రేవంత్ రెడ్డి రాక

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 15, ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఈనెల 19న హనుమకొండ జిల్లా పర్యటన ఖరారు కావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ లో పర్యటించనున్నారు. కాకతీయ ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో స్వయం సహాయక సంఘాలతో సమావేశం కానున్నారు. అదేవిధంగా రెండు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. బాల సముద్రంలోని కళాక్షేత్రంతో పాటు నయింనగర్ లో వంతనె ప్రారంభించడమేకాకుండా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి : మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన ఏర్పాట్ల ను పకడ్బందీగా నిర్వహించాలని దేవాదాయ, ధర్మాదాయ , అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ లోని సచివాలంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పై మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతోసమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగం గా ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ లో పర్యటించను న్నారని తెలిపారు. కాకతీయ ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేయ నున్న బహిరంగ సభలో స్వయం సహాయక సంఘాలతో సమావేవం కాను న్నారని పేర్కొన్నారు. మహిళాలు ఎక్కువ దూరం నడవకుండా పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం గత ఏడాది కాలంలో సాధించిన విజయాలను ప్రదర్శించాలన్నారు. 19న వరంగల్ లో నిర్వహించే కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రజల్లో మరింత ఎక్కువగా అవగాహన కల్పించాలని మంత్రి కొండా సురేఖ తెలిపారు.





### సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, సిపి

ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్ల ను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావిణ్య , డాక్టర్ సత్యాశారదాదేవి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు శుక్రవారం పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానం తో పాటు బాల సముద్రంలోని కాళోజి కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీని కలెక్టర్లు, పోలీస్ కమిషనర్ , మున్సిపల్ కమిషనర్ లు పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటనకు సంబంధించి ఏర్పాట్ల పై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు బయలు దేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్ల పై అధికారులతో చర్చించారు.



# ఐలోని మల్లన్న దేవస్థానం నందు జ్వాలాతోరణం

### బోడ గుట్టపై అఖండ జ్యోతి

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య నవంబర్ (15 )హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయ కాలంనాటి శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం నందు కార్తిక పౌర్ణమి సందర్భంగా సహస్ర దీపాలంకరణ, జ్వాల తోరణం గుట్టపైన



అఖండ జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఉదయం నుండే మహిళలు అధిక సంఖ్యలో దేవాలయము నందు దీపారాధన చేయడం శ్రీ మల్లికార్జున



స్వామివారి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణదారు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ



పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ ఉప్పుల శ్రీనివాస్, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచాలి





**రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు రేడియం స్టిక్కర్ అమర్చండి**

**గంజాయి రవాణా,గుడుంబా పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి**

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ: ఎస్పి డా. శబరిష్**

తాడ్వాయి నవంబర్ 15మేజర్ న్యూస్ సూర్య: వార్షిక తనిఖీల్లో భాగంగా తాడ్వాయి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఐ పి ఎస్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ లో గల రికారడ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని,సిబ్బంది నైపుణ్యాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడ్వాయి పోలీస్ స్టేషన్ చుట్టు పక్కల పరిసర ప్రాంతాలు భద్రది కొత్తగూడెం,బయ్యారం అడవులతో సరిహద్దును కలిగి ఉన్నందున మావోయిస్ట్స్ ల కదలికలపై నిఘా ఉంచాలని గుత్తి కోయ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని గంజాయి రవాణా పై దృష్టి సారించాలని మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున ప్రజల భద్రత కై చర్యలు తీసుకోవాలని అలాగే బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు ఎఫ్ ఐ ఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో నమోదు చేసిన వాహనాల వివరాలను సిబ్బందితో మాట్లాడుతూ



క్రమశిక్షనతో ఉద్యోగం చేయాలనీ విధులలో నిర్లక్ష్యం వాయిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డి ఎస్పీ రవీందర్,పస్రా సీఐ రవీందర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వరాలయంలో సొసైటీ చైర్మన్ దంపతుల ప్రత్యేక పూజలు



చెన్నారావుపేట నవంబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి హేమలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని తన మనుమరాలు శివాన్షితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు.

## మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఎన్నిక అధ్యక్షులు యాకసాయన్న



ఖానాపూరం నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మండలం ధర్మరావుపేట బుధరావుపేట మంగళ వారి పేట గ్రామాల మూడు గ్రామాల పద్మశాలి కులస్తులు అందరూ కలిసి మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా లింగబత్తుల యాకసాయన్న, ఉపాధ్యక్షులుగా దేవులపల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ల ప్రసాద్,కోశాధికారిగా చిట్యాల దయాకర్,గౌరవ అధ్యక్షులుగా కోడం రమణ, కార్యవర్గ సభ్యులుగా పరిష రవి బింగి రాజు. కుసుమ శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కుల కుల సభ్యులందరికీ ధన్యవాదములు తెలుపుతున్నాను సంఘ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో చిట్యాల వీరన్న కందగట్ల బిక్షపతి లింగ బత్తుల హరీష్ అడ్డగట్ల కృష్ణ కుసుమ సతీష్ కొలను బాలరాజు సుమను రాము తదితర కుల సభ్యులు పాల్గొన్నారు



## ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి ఊరేగింపు



రేగొండ, నవంబర్ 15(మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని భాగిర్తి పేట గ్రామంలో శుక్రవారం రేణుక ఎల్లమ్మ వారోత్సవాలలో భాగంగా ఎల్లమ్మ తల్లి ఊరేగింపు అంగరంగా వైభవంగా ప్రారంభయ్యాయి. భాగిర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తులు వారి ఆరాధ్య దైవం అయిన రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని ఇటీవల నిర్మించారు. రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎల్లమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఆదివారం వరకు జరిగే రేణుక ఎల్లమ్మ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. గౌడ కులస్తుల తో పాటు, గ్రామంలోని ప్రతి ఒక్క కుటుంబం ఈ మహోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి రాములు, ఉపాధ్యక్షుడు శ్రీపతి భిక్షపతి, కార్యదర్శి ఆకుల శ్రీను, మాటూరి తిరుపతి, మెరుగు బాపు, బోనగని తిరుపతి, శ్రీపతి రాజు, మెరుగు రజినీకాంత్, కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జల్లి విద్యార్థి

**అభినందించిన ఉపాధ్యాయులు**



చెన్నారావుపేట నవంబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి జరుపుల లోకేష్ ఎంపికైనట్టు మండల విద్యాశాఖ అధికారిని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర చారి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు బిక్షపతిలు తెలిపారు.ఈ నెల 13వ తేదీన వరంగల్ లోని ఓసిటిలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14 బాలుర విభాగంలో వాలీబాల్ క్రీడలో జల్లి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జరుపుల లోకేష్ అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్ జి ఎఫ్ఐ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలు ఈ నెల 16, 17, 18 తేదీలలో మెదక్ జిల్లా చేగుంటలో జరుగు ఎస్ జి ఎఫ్ఐ వాలీబాల్ టోర్నమెంట్ కంసెలక్షన్స్ లో పాల్గొననున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి లోకేష్ ను పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయులు జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, అనిత, పద్మావతి, సుభాష్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సుజాతలు అభినందించారు.

## గంగారం యాదవ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



కాటారం, నవంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని గంగారం గ్రామంలో అఖిలభారత యాదవ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా బండి రాజేందర్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా జిల్లాల ఓదన్న యాదవ్, ఉపాధ్యక్షులుగా జిల్లాల దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం యాదవ్, కోశాధికారిగా ఐలయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా గౌరయ్య యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రానున్న సర్వత్ర ఎన్నికలలో యాదవులు ఐక్యత చాటి, యాదవుల నుంచి ప్రజాప్రతినిధులుగా గెలుపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, గడవేని దేవేందర్ యాదవ్, ఆత్మకూరి కుమారి యాదవ్, ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గోవిందా.... గోవిందా...



మొదటి పేజీ తరువాయి..

భక్తులు బారులు తీరారు. జాతర ప్రారంభమైన రోజే ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి. కొండపై సొరికలో నిలిచిన వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగ, పద్మావతి లా సతి సమేతంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు కనుల నిండుగా దర్శనం చేసుకున్నారు. మరో కొండపైనున్న గరుడ దీపంలో నూనె పోసేందుకు భక్తులు పోటీపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లోని తిరుమలగిరి శివారులోని గుట్టల్లో గోవింద నామస్మరణ మార్మోగింది. శుక్రవారం స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. గురువారం రాత్రి స్వామి వారు కొండపైకి వెళ్లడంతో జాతర ప్రారంభమైంది. తెల్లవారక ముందే భక్తులు గుట్టపై భారీగా బారులు తీరారు. కొండపై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకొని తనివి తీర దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా అలివేలుమంగా పద్మావతి సమేతంగా భూలోని వెంకటేశ్వర స్వామికి అర్చకులు కురుమాచలం వెంకటేశ్వర్లు వేదమంత్రోత్సవాల నడుమ పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఎక్కేందుకు భక్తులు బారులు తీరారు వెంకటేశ్వర స్వామి నిలిచిన ప్రాంతం పక్కనే ఉన్న కొండపై గండ దీపంలో నూనె పోసేందుకు భక్తులు పోటీలు పడ్డారు.

### తలనీలాలు సమర్పణ

భక్తులు ముందుగా ధర్మగుండంలో స్నానాలు చేసి తడి బట్టలతో గుట్ట పైకి చేరుకున్నారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. గుట్ట దిగువన ఉన్న శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మెట్ల వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి పాదాలకు కొబ్బరికాయలు కొట్టారు. వాహనాల్లో ఎడ్లబండ్లపై వచ్చిన భక్తులు ఇప్పచెట్టు చుట్టూ ప్రదక్షణలు చేశారు. సుమారు లక్షమంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, జాతర కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతర





ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు జాతరలో పారిశుద్ధ్య నివారణ చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టారు. తహశిల్దార్ శ్వేత రావు, ఆర్.ఐ నరేష్ లు జాతరను పరిశీలించారు.

### దుమ్ములేసిన రోడ్లు.. ఇబ్బందులు పడ్డ భక్తులు

బుగులోని వెంకన్న జాతరంతా దుమ్ముతో నిండిపోయింది. తిరుమలగిరి నుంచి వెళ్లే రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాండవుల గుట్ట నుంచి వచ్చే దారి మట్టి లేస్తూ వెనుక ఉన్న వాహనాలపై పడడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జగ్గయ్యపేట, వెంకటేశ్వర్ల పల్లి నుంచి వచ్చే భక్తులు కు సరైన దారి లేక అవస్థలు ఎదుర్కొన్నారు. ఎప్పటికప్పుడు వాటర్ క్యూరింగ్ చేస్తామని దేవాదాయ శాఖ, పంచాయతీ అభివృద్ధి శాఖ చెప్పినప్పటికీ ఆచరణలో లోపం కనిపించింది. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ ఒక్క ట్యాంకు కూడా జాతరలో కనిపించలేదు. జాతరలో వన్ వే కోసం ఏర్పాటు చేసిన దారి దుబ్బల మారింది. రహదారుల పక్కనే ఏర్పాటు చేసుకున్న షాపుల్లో దుమ్ముచేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### ఆకట్టుకున్న ప్రభ బండ్లు

ఏటా కార్తిక మాసంలో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు 10 రోజుల ముందు నుంచే ప్రభా బండ్లను తయారు చేస్తారు. జాతర ప్రారంభమైన రోజు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల పై ప్రభ బండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పులతో, టపాసులు పేలుస్తూ, కోలాటాలాడుతూ జాతరకు తీసుకువస్తారు. తిరుమలగిరి, జగ్గయ్యపేట, వెంకటేశ్వర్ల పల్లి, సుల్తాన్ పూర్, జూబ్లీ నగర్ గ్రామాలకు చెందిన కొంతమంది భక్తులు తమ కోరికలు నెరవేరాలని స్వామివారికి ప్రభ బండ్ల ను ఏర్పాటు చేస్తారు. ఈ ప్రభ జాతరలో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి. ప్రభ బండ్లను జాతరకు వస్తున్న సమయంలో భక్తులతో కిక్కిరిసింది. కొంతమంది భక్తులు మేకలను బండికి కట్టుకొని ఊరేగింపుగా తరలివచ్చారు.

### మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు

బుగులోని వెంకటేశ్వర స్వామిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పద్మ దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం బుగు లోని జాతరకు వచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ఉత్సవ కమిటీ చైర్మన్ రోంటల వెంకటస్వామి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు.కొండపైకి ఎక్కేందుకు పెద్ద ఎత్తున మెట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయన వెంట ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజి కిష్టయ్య, నాయకులు నిమ్మల విజేందర్, గంగుల రమణ రెడ్డి, ఆకుతోటా తిరుపతి, పొనగటి బ్రహ్మం, చిగురు మామిడి కుమారస్వామి, మటికే సంతోష్, కట్ల చిన్ని, పాత పెల్లి సంతోష్, బండారి దేవేందర్, మొట్ట కిరణ్ పటేల్, బోయిని వినోద్, వావిలాల రమేష్, చల్లగురుగుల సుదర్శన్ తది తరులు పాల్గొన్నారు.


### జాతరలో భారీ బందోబస్తు

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు ఆదేశాల మేరకు చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై సందీప్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు. జాతరలో అడుగడుగునా పోలీసుల పహారా కనిపించింది. ఎటు చూసినా ఐదు కిలోమీటర్ల మేర రహదారుల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సుమారు 100 మంది పోలీసులు జాతరలో బందోబస్తు నిర్వహించినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. చిట్యాల, టేకుమట్ల, ఘనపూర్, మొగుళ్ళపల్లి ఎస్సైలు, రెండవ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

### జాతరలో వైద్య శిబిరం

బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరలో భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి మధుసూదన్ ఆదేశాల మేరకు రేగొండ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని డాక్టర్ హిమా బిందు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జాతరలో అనారోగ్యానికి గురైన భక్తులకు అప్పటికప్పుడు వైద్యం అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ విష్ణువర్ధన్, పల్లె దావకాన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# గర్భస్రావానికి గవాయి ఉన్న చర్యలు శూన్యం



నర్సంపేట, నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్: గర్భస్రావాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని తెలిసిన అధికారులు పట్టింపు లేకపోవడం వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనేది తెలుసుకోవలసిన అవసరం ఉంది.గర్భస్రావం ఓ ఆసుపత్రిలో జరుగుతుందని తెలిసి అధికారులు వెళ్లి పరిశీలించగా వాస్తవమని తెలిసి సదరు పేషంట్ ను ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి జిల్లా కేంద్రంలో ఉన్న సి కే ఏం కు తరలించి చికిత్స అందించి చేతులు దులుపుకున్నారు వైద్యారోగ్య శాఖ అధికారులు. ఆసుపత్రులకు గర్భస్రావం చేయాలంటే అనుమతి ఉండాలని తెలిసిన మానవీయ విలువలు అని దాటవేత వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయో.గర్భస్రావం చేయాల్సిన రోగిని కావాలనే మా ఆసుపత్రికి పంపించి ఇరికించాలని చూసారని స్వయంగా ఆసుపత్రి వైద్యురాలు తెలిపిన నేపథ్యం,అధికారులు సరైన సమయానికి రావడం వెనుక ఉన్న కారణాలు చూస్తే అధికారులు రెక్కి ఏమైనా నిర్వహించి పట్టుబడితే పక్కకు తప్పించారా అనే అనుమానాలు ఉన్న,అధికారులు అవలంబించే దాటవేత ధోరణి సమాధానాలు వెతికి పెడుతున్న పరిస్థితి.

– నర్సంపేట ఆసుపత్రిలో కొత్తేమీ కాదు...

పట్టణ కేంద్రంలో ఆ ఆసుపత్రికి గర్భస్రావాలు చేయటంలో పెట్టింది పేరు. అనుమతి లేకుండా వైద్యం చేసే వారిని వారధిగా చేసుకుని వారి ద్వారా గర్భ విచ్చిన్న మాత్రలు అందించి వారిని ఆసుపత్రికి వచ్చేలా చేసి తీసుకున్న 40వేల రూపాయల్లో అనుమతి లేని వైద్యునికి కొంత,అనుమతి లేని వైద్య ఆసుపత్రికి కొంత లా పంచుకుని కాలం వెళ్లదీస్తున్నారు.నర్సంపేట కు ఉప వైద్యారోగ్యశాఖ అధికారిగా ఉన్న ప్రకాష్ పెద్దగా పట్టించుకోకపోవడం అబార్షన్ల ఆసుపత్రికి అవకాశం దొరికింది.ఇంకే విచ్చల విడి గా గర్భస్రావాలు చేస్తూ వారి కీర్తి ప్రతిష్టలను జిల్లాలు దాటెల చేస్తూ కాసులు వెనుకేసుకుంటున్నారు.

– ఆ పట్టింపు లేకపోవడమే ప్రధాన కారణం...

నర్సంపేట ఉపవైద్యారోగ్య శాఖ అధికారిగా పని చేస్తున్న ప్రకాష్ తన విధులను ఉన్నతాధికారుల సమక్షంలో చేసి చర్యలు తీసుకోవడం మరిచి ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని పాత అధికారి ఉన్న సమయంలో చెప్పే వారు.ఇప్పుడు కొత్త గా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా సాంబశివ రావు భాద్యతలు తీసుకునే సమయంలో గర్భ స్రావం ఘటన వెలుగులోకి వచ్చిన చర్యలు తీసుకుంటారా లేక పాత అధికారి వలె కొత్త అధికారిని సైతం బద్నాం చేస్తారా అనేది చూడాలి.అనుమతి లేకున్నా గర్భ స్రావాలు చేస్తూ మానవీయ కోణం అని ఓ ప్రోగ్రాం అధికారిని అంటున్న విషయాన్ని గమనిస్తే గర్భ స్రావం చేసే వైద్యురాలు స్వయానా ప్రభుత్వ వైద్యురాలే కదా నియమ నిబంధనలు తెలియవా అనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అనిపిస్తుంది.అంతే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రి సైతం దూరంలో ఏం లేదు అనేది కూడా పరిశీలించాలి.అయిన ఆ ఇద్దరు అధికారులు తలుచుకుంటే చర్యలు లేకుంటే చర్చలు.

– అనుమతుల ఆలస్యానికి కారణం ఏమిటి..?

గర్భ స్రావం జరిగిన ఆసుపత్రి గర్భస్రావం చేయటానికి అనుమతి కోరినట్లు ప్రోగ్రాం అధికారిని పద్మశ్రీ తెలిపారు. ఆ ఆసుపత్రి తో పాటు గంగా ఆసుపత్రి,జనని ఆసుపత్రి,సాయి మాత్రిక అనే ఆసుపత్రులు సైతం అనుమతులు కోరినట్లు తెలిపారు.అనుమతులు కోరి సైతం నెలలు గడుస్తున్నట్లు సైతం తెలిపారు.మరి ఎందుకు ఇంతలా ఆలస్యం చేస్తున్నారు అంటే సెలవుల్లో ఉన్నట్లు సమాధానం ఇచ్చారు.అనుమతుల్లో ఆలస్యం సైతం ఒకింత నిర్లక్ష్యమే అయిన పట్టించుకునే అధికారి కానీ వైద్యారోగ్య శాఖను పరిశీలించే అధికారి లేకపోవడం మూలంగా వైద్యారోగ్య శాఖ అధికారులు ఆడిందే ఆట పాడిందే పాట గా తయారైంది.

– విచ్చిన్న మాత్రలపై విచిత్ర సమాధానాలు..?

గర్భ స్రావం జరిగిన ఆసుపత్రి పై అధికారుల వివరణ కోరగా విచ్చిన్న మాత్రలు ఎక్కడో వేసుకున్నారో తెలియదు అని సమాధానం ఇస్తున్నారు.ప్రతి శాఖలో విచారణ అనే కోణం ఉంటుందని సమాచారం. ఆ విచారణ అనే కోణం లో వివిధ శాఖల సహాయ సహకారాలు తీసుకోవాల్సి ఉంటుంది.మాత్రలు అనే అంశం డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా విచారణ చేయిస్తే ఆ షాపులో విచ్చిన మాత్రలు అమ్మారు అనేది,గర్భ స్రావం జరిగిన ఆసుపత్రికి విచ్చిన్న మాత్రలు ఎన్ని వచ్చాయి అనేది విచారణ చేస్తే తెలుస్తుంది.విచ్చిన్న మాత్రలు విచ్చిల విడిగా అమ్మే రోజులు లేవు కానీ రహస్యంగా అమ్ముతున్నారు అనటంలో సందేహం లేదు.పట్టణ కేంద్రంలో ఉన్న కరుణశ్రీ ఆసుపత్రిలో జరిగిన ఘటన సైతం మధ్యలోనే వదిలేశారు.విచ్చిన్న మాత్రల విషయంలో సైతం పెద్దగా పర్యవేక్షణ లేకపోదు... ఇకనైనా అధికారులు స్పందించి వాస్తవాలను విచారణ చేసి చర్యలు తీసుకుంటే గర్భ స్రావాలను కట్టడి చేయొచ్చు లేకపోతే అనర్థాలు జరిగే అవకాశాలు లేకపోలేదు.

## గిరిజనుల సంక్షేమం కోసం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న

# మహా వ్యక్తి బిర్సా ముండా





**నేటి యువత పోరాట యోధుల కళలను నెరవేర్చాలి**
**బిర్సా ముండా కలలను సహకారం చేయాలి**
**మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్**
**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 15 (మేజర్ న్యూస్): ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. శుక్రవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల వైటీసీ కేంద్రంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ, శరత్, అదనపు కార్యదర్శి జ్ఞానేష్ భారతి, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రమిశ్ర, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, డైరెక్టర్ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ భనోత్ రవి చందర్ లతో కలసి ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా చిత్ర పటానికి పులమలలువేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ కోసం 78 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఆ నిధులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. 1875 నవంబర్ 15వ తేదీన జన్మించిన బిర్సా ముండా చిన్నతనంలోనే బ్రిటిష్ వారిలో వణుకు పుట్టించారని, గిరిజనులలో మన సంస్కృతి మన విధానం అనే నినాదాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 360 కోట్లు కేటాయించిందని అన్నారు. గిరిజనుల సంక్షేమ కోసం హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికీ ఉన్నారని అన్నారు. ములుగులో ఏర్పాటు చేసిన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజనులకు 8 శాతం సీట్లు కేటాయించాలని ఎంపీ బలరాం నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేటి తరం యువత స్వాతంత్ర సమరయోధుల కలలను నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ దివాస్ దినోత్సవం ములుగు జిల్లాలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు.



జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దేశంలోని 12 కోట్ల జనాభా కలిగిన ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, పట్టణాలకు ఆమడ దూరంలో ఉన్న గిరిజన గ్రామాలలో సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని ముందుకు పోతున్నా రని అన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ చేపడుతున్న పనులను గిరిజనులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభు త్వం హైదరాబాదులో ఎస్సీ ఎస్టీ జాతీయ కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో ఉన్న ఆదివాసి తెగలు, గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బిర్సా ముండా జయంతి సందర్భంగా ఉత్సవాలు చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. ఎస్టీ కమిషన్ పై ఇప్పటివరకు గిరిజనులకు సరైన అవగాహన లేదని స్థానిక అధికారులు యువకులు, గిరిజనులకు జాతీయ ఎస్టీ కమిషన్ ప్రయోజనాలు గిరిజనులకు ఎలాంటి న్యాయాలు చేకూరుస్తుంది అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.గిరిజనులకు పరిపాలనలో, వారి హక్కులను పొందడంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తినా వెంటనే ఎస్టీ కమిషన్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ట్రైకార్ చైర్మన్ బేల్లయ్య నాయక్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే గిరిజన ప్రాంతాలు గిరిజనుల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి చెందాయి మరింత అభివృద్ధి చెందాలంటే ఎలాంటి ప్రణాళికలు పథకాలు విది విధానాలు తీసుకురావాలో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వకాలంలో గిరిజనులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని బ్రిటిష్ ప్రభుత్వంలో దాదాపు 200 కు పైగా తెగలు క్రిమినల్స్ గా చిత్రీకరింపబడి వారి సొంత ప్రాంతంలో నివసించలేక అనేక ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన నాయకుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం బీర్సా ముండా జన్మదినాన్ని ఆదివాసీల జన జాతీయ గౌరవ దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీలో రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ఆచరణలోకి తీసుకురావాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మ్ పథకం ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం గత సంవత్సరం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా 24 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి వాటి ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ పేసా గ్రామపంచాయతీలుగా ఎన్నికైన అక్కినపల్లి మల్లారం, పసర, రాయినిగూడెం గ్రామాలకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సీడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి గిరిజన ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి డి పోచం, పెస కోఆర్డినేటర్ ప్రభాకర్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, విద్యార్థి, విద్యార్థులు, పాల్గొన్నారు,



## కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ



నర్సంపేట, నవంబర్ 15,సూర్య మేజర్ న్యూస్:పట్టణ కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గౌడ కులస్తులకు కాటమయ్య సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ నరేష్ రెడ్డి,చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దెన రమేష్,తప్పేట రమేష్,నల్లబెల్లి మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా తోరణాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, నవంబర్ 15, మేజర్ న్యూస్(సూర్య), కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఏర్పాటు చేసిన జ్వాలా తోరణాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ ఈఓ శేషు భారతి తదితరులు పాల్గొన్నారు.





అమ్మ వారిని దర్శించుకున్న అఘోరి...కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ భద్రకాళి దేవాలయాన్ని శుక్రవారం అఘోరి సందర్శించి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ భద్రకాళి అమ్మ వారికి అఘోరి ప్రత్యేక పూజలు చేశారు.

## ఏటూరు నాగారం గ్రామపంచాయతీలో బిర్సా ముండా గారి 150వ జయంతి ఉత్సవాలు



ఏటూరునాగారం నవంబర్ 15.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం గ్రామపంచాయతీలో శుక్రవారం రోజున కేంద్ర ప్రభుత్వం జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదివాసి పోరాట యోధుడు బిర్సా ముండా గారి 150వ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన ఆదివాసీ నాయకుడు పేసా గ్రామ కమిటీ కార్యదర్శి గండేపల్లి సత్యం మాట్లాడుతూ 1875 నవంబర్ 18 జార్ఖండ్ లోని రాంచి పులిహాట్ లోని ముండా కుటుంబంలో తండ్రి సుగుణముండా తల్లి కర్ని హాట్ లకు జన్మించాడు. ఇతని బాల్య విద్య బ్రిటీషు వారి మిషనరీ స్కూల్లో చదివేటప్పుడు ఇతని పేరును క్రిస్టియన్ మతంలో మార్చటాన్ని వ్యతిరేకించాడు. అదేవిధంగా కాలేజీ చేసే సమయంలో వనవాసి ప్రజలను క్రైస్తవ మతంలోకి మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందన్నారు. అదేవిధంగా వారికి జరుగుతున్న జల్ జంగిల్ పై అన్యాయాలను అక్రమాలను వ్యతిరేకిస్తూ బ్రిటిష్ వారిపై ఉద్యమాన్ని కొనసాగించడం జరిగిందన్నారు. వనవాసి ప్రజలకు అంటువ్యాధులు కలరా, మా చూచి, అనేక వ్యాధులకు మందులు కనుక్కొని ప్రజలను కాపాడుతున్నాడు అందుకే ఇతని భగవాన్ బీర్సాముండా అని అక్కడి ప్రజలు పిలుస్తారు అన్నారు భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు ఈ యొక్క సమావేశంలో కొప్పుల సరిత,ఈక మహాలక్ష్మి జగన్నాథం నాగసాగర్ పులిషరాధిక, పలకగంగ, ఆర్క సమ్మయ్య తదితరులు గ్రామ ఆదివాసులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లో ఉద్యోగాలు

వరంగల్ లీగల్ నవంబర్ 15 :మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఉద్యోగాల భర్తీకై జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మల గీతాంబ నోటిఫికేషన్ జారీ చేసినట్లు సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. స్టెనోగ్రాఫర్ ఒక పోస్టు(1) టైపిస్టు ఒక పోస్టు(1) రెండు రికార్డ్ అసిస్టెంట్(2) పోస్టుల భర్తీకై ప్రకటన జారీ చేసినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ-వరంగల్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ చిరునామాకు పంపించవలసి ఉంటుందన్నారు. వ్యక్తిగతంగా దరఖాస్తులు స్వీకరింపబడవన్నారు. పూర్తి వివరాలకు వరంగల్ జిల్లా కోర్టు అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించారు. నియామక ప్రక్రియకు సంబంధించి అన్ని అంశాలను వరంగల్ జిల్లా కోర్టు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియ చేస్తామని వ్యక్తిగత సమాచారం ఇవ్వబడదని ఆయన తెలిపారు.

## మహాబిల్వం మొక్కను నాటిన తహసిల్దార్ వేంకటేశ్వర్లు



స్టేషన్ ఘనపూర్,నవంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య): కార్తిక పౌర్ణమి సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని మర్రిచెట్టు శివాలయంలో మహా బిల్వం మొక్కను స్థానిక తహశీల్దార్ వేంకటేశ్వర్లు శుక్రవారం నాటారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ సునీత దంపతులు తీసుకువచ్చిన మొక్కను తహసిల్దార్ చేతుల మీదుగా నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గోలి శ్రీనివాస్ కళావతి,ఈశ్వర్ ప్రసాద్,హరి ప్రియ,సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలి

### జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి

చెన్నారావుపేట నవంబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): ఇంటింటి సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, కుల గణన ఇంటింటి సర్వే పనితీరును ముఖ్య ప్రణాళిక అధికారి గోవింద రాజన్, జిల్లా పశు వైద్య అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణలతో కలిసి పరిశీలించారు.ఇంటింటి సర్వే ను పరిశీలించి ఎన్యుమరేటర్స్ అనిల్, శౌరయ్యలు పూర్తిచేసిన నిర్ణీత నమూనా ఫార్మేట్స్ 56 కాలమ్స్ కోడ్ లు చెక్ చేసి అభినందించారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సంతృప్తికరంగా పనిచేస్తున్నారని ఇకముందు కూడా తప్పులు లేకుండా ప్రతి బ్లాక్ వారి లక్ష్యం పూర్తి చేయాలని ఇంటింటి సర్వేను పలు జాగ్రత్తలతో సమాచారం సేకరించి ప్రజలందరి సహకారంతో ఈ సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులందరి సమిష్టి బాధ్యత అని తెలిపారు. అలాగే అమీనాబాద్ గ్రామంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎల్లాయగూడెం గ్రామంలో ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజులు ఇంటింటికి చేపడుతున్న సర్వేలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్



కాటారం, నవంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం గ్రామంలోనీ గంట గూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజా పక్షం విలేకరి గంట దేవదాస్ పరామర్శించారు.కొండ గొర్ల సమ్మయ్య, గాని అశోక్ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. తోట జనార్దన్ వెంట మాజీ వార్డ్ సభ్యులు గంట శ్రావణ్, సతీష్, రాజబాబు, సత్యనారాయణ, సుశాంత్, మల్లేష్, రాజేందర్ పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ కోసం సిట్టింగ్ ప్లాన్ సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ కోసం సీటింగ్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో అభ్యర్థులకు అనుకూల వాతావరణం ఉండే విధంగా పరిసరాల్లో జన సంచారం లేకుండా 144 సెక్షన్ అమలు చేయాలని, విద్యార్థులు సౌలభ్యం కొరకు పరీక్షల సమయంలో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



చెన్నారావుపేట నవంబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేక పూజలను చేపట్టారు. భక్తులు తులసి, జమ్మి చెట్ల వద్ద 365 దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో శ్రీ సిద్దేశ్వర ఆలయంలో భక్తుల రాకతో కార్తీక పౌర్ణమి సందడి వాతావరణం కనిపించింది.

## ముల్కనూర్ లో సమ్మక్క వద్ద గంజాయి తరలించే వ్యక్తుల అరెస్ట్

### 12 కిలోల గంజాయి స్వాధీనం

### మండలంలో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి -సీఐ రమేష్



భీమదేవరపల్లి నవంబర్ 15 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ గుట్ట వద్ద ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తన సిబ్బందితో ఉదయం 7:30 గంటలకు హుస్నాబాద్ వైపు వెళ్లే రోడ్డుకు వెహికల్ తనిఖీ చేస్తుండగా హుస్నాబాద్ నుండి హనుమకొండ వైపు వెళుతున్న ఒక ఆటోలో వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి తమ వద్ద ఉన్న బ్యాగులను పట్టుకొని పారిపోతుండగా అనుమానించి ఎస్సై సాయిబాబు చాకచక్యంగా తన సిబ్బందితో వెంబడించి పట్టుకొని వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా 12 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీన పరచుకొని వారి వివరాలను అడగగా తన పేరు పని తనష్టర్ తండ్రి ప్రభాస్ తనష్టర్ మల్కాన్ గిరి జిల్లా ఒడిశా రాష్ట్రం కు చెందిన వ్యక్తిగా మరొకరు సుభాష్ హల్దార్ తండ్రి హరేన్ హల్దార్ గ్రామం చెరికాన్ పల్లి జిల్లా మల్కాన్ గిరి ఒడిశా రాష్ట్రానికి చెందిన వాడిగా వివరాలు తెలిపారు. గంజాయిని మల్కాన్గిరి జిల్లా నుండి హుస్నాబాద్ మీదుగా హైదరాబాదుకు వెళ్ళుచున్నామని తెలుపగా ఎస్సై సాయిబాబు హెడ్ కానిస్టేబుల్ ఎం నాగేశ్వర్ రావు కానిస్టేబుల్ సిహెచ్ మోహన్ హోంగార్డు భగవాన్ డ్రైవర్ సహా వారిద్దరిని పోలీస్ స్టేషన్ కి తరలించారు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపడం జరిగింది.సిఐ పుల్ల రమేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ ముల్కనూర్ ఎస్సై మరియు సిబ్బంది గంజాయిని పట్టుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు గ్రామంలో గాని మండలంలో గాని ఎవరైనా అనుమానితులు గంజాయి తాగినట్లుగా అమ్మినట్లు అనుమానం వస్తే ఎస్ఐ కి గాని 100 కి గాని డయల్ చేయాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని పేర్కొన్నారు.

# బండారుపల్లి రోడ్డు వెడల్పులో అయోమయం



ఒకవైపు 45ఫీట్లు, మరో వైపు 40ఫీట్ల విస్తరణ

ఒక్కో చోట ఒక్కోలా వ్యవహరిస్తున్న విద్యుత్ కాంట్రాక్టర్లు

ఆందోళన వ్యక్తం చేస్తున్న కృష్ణాకాలనీ వాసులు

విద్యుత్ సబ్ స్టేషన్లకు వెళ్లే రూట్ మార్చాలని విజ్ఞప్తి

మంత్రి సీతక్క, కలెక్టర్ స్పందించాలని ప్రజల వేడుకోలు






ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 15 (మేజర్ న్యూస్) : ములుగులోని బండారుపల్లి రోడ్డు విస్తరణ పనుల్లో గందరగోళం నెలకొంది. ప్రధాన రోడ్డు వెంట ఒకవైపు రిజిస్ట్రేషన్ భూములు కలిగిన వారు ఉండగా మరోవైపు 90శాతం ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. అయితే రోడ్డు విస్తరణ చేపట్టేందుకు ఇటీవల రాష్ట్ర మంత్రి సీతక్క శంకుస్థాపన చేయగా గుత్తేదారు పనులు పదిరోజుల క్రితం ప్రారంభించారు. అయితే రోడ్డు విస్తరణకు గాను ఇరువైపులా ఒకేవిధంగా వ్యవహరించాల్సిన అధికారులు ఒక్కోవైపు ఒక్కోలా కొలతలు తీశారు. దీంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. విద్యుత్ ఆఫీసర్లను అడిగితే ఆర్అండ్‌బీ అధికారులను అడగమని, వారిని అడిగితే రెవెన్యూ అధికారులను అడగమంటూ నెపం నెట్టివేస్తున్నారు.

**సబ్ స్టేషన్లకు వెళ్లే లైను వేయడంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం..**

ములుగు జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రి వద్ద బండారుపల్లి మూలమలుపు నుంచి కిలోమీటరు మేర రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే ఇరువైపులా ఒకేలా కొలతలు పెట్టాల్సిన ఆర్అండ్‌బీ అధికారులు పట్టా భూములు కలిగిన వైపు 45ఫీట్లు, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నవైపుకు 40ఫీట్లు కొలతలు వేశారు. దీంతో నష్టపోతున్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ములుగు మండలం రాంచంద్రాపూర్, కొడిశెల కుంటపైపు ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లకు విద్యుత్ ప్రధాన లైన్లకోసం ములుగులోని బండారుపల్లి రోడ్డులో టవర్ల నిర్మాణానికి అధికారులు పూనుకున్నారు. అయితే ప్రభుత్వ కార్యాలయాలవైపు టవర్ల నిర్మాణం చేపడితే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉంటాయనే ఆలోచన చేయడంలేదు. భారీ టవర్ల నిర్మాణంతో ఎప్పుడైనా పిడుగులు లాంటివి పడితే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఒక్కోవిధంగా మార్కింగ్ చేసిన అధికారులు తమకు అన్యాయం చేయొద్దని వేడుకుంటున్నారు. విద్యుత్ టవర్ల కాంటూర్ సైతం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు సూచించిన విధంగా కాకుండా రోడ్డు నుంచి ఒక్కో చోటు ఒక్కోవిధంగా టవర్లు వేస్తున్నారు. అదేవిధంగా టవర్ కు టవర్ కు మధ్య దూరాన్ని సైతం 45మీటర్లు ఉండాల్సి ఉండగా ఒక్కోచోట 30మీటర్లు, 35మీటర్లు పెడుతూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ స్థానికులతో వాగ్వివాదానికి దిగుతున్నారు.

**కలెక్టర్, మంత్రి సీతక్క స్పందించాలంటూ వేడుకోలు**

బండారుపల్లి రోడ్డులోని కిలోమీటరు మేర రోడ్డు విస్తరణ పనులకు గాను స్థానిక ప్రజలకు అన్యయం జరుగకుండా స్థానిక మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర చొరవ తీసుకోవాలని కృష్ణకాలనీ వాసులు కోరుతున్నారు. విద్యుత్ టవర్లను ప్రభుత్వ కార్యాలయాలవైపు వేయడం వల్ల వ్యాపార సంస్థలు నెలకొని ములుగు జిల్లా కేంద్రం అభివృద్ధికి తోడ్పాటవుతుందని కోరుతున్నారు. ఆర్అండ్‌బీ, విద్యుత్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో స్థానికులు నష్టపోకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్నప్తి చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించకుండా మంత్రి స్పందించాలని, అవసరమైతే హైదరాబాద్‌కు వెళ్లి మంత్రి సీతక్కను కలిసి తమ గోడును విన్నవించుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# భగవంతుని ఆశీస్సులు అందరికీ ఉండాలి



**అన్నదానం ప్రశంసనీయం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**కార్తీక పౌర్ణమి  వేడుకలు ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి**

పరకాల, నవంబర్ 15:  పరకాల పట్టణంలోని  శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం పరకాల ఎమ్మెల్యేరేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి వేడుకలు ప్రారంభిం చారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా  శుక్రవారం తెల్ల వారు జామున బ్రహ్మ ముహూర్తంన అర్చకులు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి  కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు  అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ  కార్తీక పౌర్ణమి సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా




జీవించేలా కృపా కటాక్షం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

వెంకటాపురం నూగూరు నవంబర్ 15 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వేకువజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, పుణ్యస్నానాలు చేసి పూజలు చేస్తున్నారు. ఆలయంలోని శివుడి విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. ఆలయం వద్ద వేపరావి చెట్టు వద్ద పూజలు చేసి..దీపాలు వెలిగించారు. దీపో ఉత్సవంతో దేవాలయ ప్రాంగణం కలకలాడింది. ఆలయంలో కుంకుమార్చనలు, గోత్రనామాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.  ఆలయ అర్చకులు భక్తులకు ఆలయం వద్ద తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బిర్సా ముండా కలలను సాకారం చేయాలి



**గిరిజనుల సంక్షేమ కోసం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహా వ్యక్తి బిర్సా ముండా**

**నేటి యువత పోరాట యోధుల కళలను నెరవేర్చాలి**

**ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా**

**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య): ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారి లతో కలసి ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా చిత్ర పటానికి పులమలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ కోసం 78 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఆ నిధులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. 1875 నవంబర్ 15వ తేదీన జన్మించిన బిర్సా ముండా చిన్నతనంలోనే బ్రిటిష్ వారిలో వణుకు పుట్టించారని, గిరిజనులలో మన సంస్కృతి మన విధానం అనే నినాదాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మ పథకం ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం గత సంవత్సరం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా 24 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి వాటి ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.పథకం కింద జిల్లాలో 92 గ్రామాలను ఎంపిక చేశారని ఈ సందర్భంగా తెలిపారు.గిరిజనుల సంక్షేమ కోసం హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికీ ఉన్నారని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాలు గల గిరిజన యువకుడు ప్రపంచాన్ని పాలిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని , గిరిజనుల జీవన విధానం సంస్కృతి హక్కులు పరిరక్షణ కోసం ఎంతగానో పోరాటం చేశారని ప్రత్యేకంగా స్వాతంత్ర పోరాటంలో గిరిజనుల పోరాటాలు కీలకపాత్ర పోషించాయని తెలిపారు. అడవి, భూమి , నీటి పై ఉన్న సర్వహక్కులు వాటిని కాపాడుకోవడం కోసం వాటి పరిరక్షణ కోసం పోరాటం చేసి , చోటా నాగపూర్ అనే కౌలు చట్టాన్ని తీసుకొచ్చారని , వనజాతి – జనజాతి – మన గిరిజన జాతి అని వారి హక్కుల కోసం పోరాడాడని అన్నారు.స్వాతంత్ర పోరాటంలో బీర్సా ముండా గిరిజన జాతుల హక్కుల కోసం పోరాటం చేశారని అదేవిధంగా కొమరం భీమ్ కూడా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేశారని వీరి భావాలను ఆదర్శంగా తీసుకొని గిరిజన యువత ముందుకెళ్లాలని సూచించారు.గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ఆచరణలోకి తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న,గిరిజన సంక్షేమ శాఖ అధికారి సైదా, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి ఎర్రయ్య కలెక్టరేట్ పరిపాలనాధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఇరువురి పై కేసు నమోదు

గీసుగొండ నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తుండగా పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటన గీసుగొండ మండలం గరీబ్ నగర్ లో చోటు చేసుకుంది.గీసుగొండ సీఐ ఏ.మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం..గరిబ్ నగర్ కు చెందిన రాపోలు తిరుపతయ్య కుమారుడు రాపోలు యాక స్వామి హైదరాబాద్ కు చెందిన శివరాత్రి వెంకటయ్య కూతురు హేమలతను వివాహం చేసుకున్నారు.వీరికి ఒక కుమారుడు ఉన్నారు.తన భర్త యాకస్వామి అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని పోలీసులను ఆశ్రయించగా హైదరాబాద్ లో కేసు నమోదు అయింది.కొన్ని రోజుల తర్వాత ఇదే విషయమై నవంబర్ 15వ తేదీన గరీబ్ నగర్ లో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తుండగా పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని సీఐ తెలిపారు.ఈ సందర్భంగా దాడికి పాల్పడిన ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

# మామూనూర్ లో ప్రత్యక్షమైన అఘోరి నాగసాదు

**నాగసాదు ను చూడడానికి భారిగా తరలివచ్చిన జనం**

**కాలినడకన భద్రకాళి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు**

**వెంబడించిన భక్తులు ఆశీర్వాదాలకు ఎగబడ్డ జనం**

**వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి వెంట జన సమూహం**

**ట్రాఫిక్ నియంత్రణ చేయలేక ఇబ్బందిలో పోలీసులు**



వరంగల్ ప్రతినిధి నవంబర్15 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా మామునూర్ లో నాగసాదు(అఘోరి)ప్రత్యక్షం కావడంతో నాగసాదును చూడడానికి భారిగా జనం తరలివచ్చారు. ఖిలా వరంగల్ మండలం మామునూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న స్మశానంలో ఒక్కసారిగా నాగసాదు (అఘోరి)కారు ప్రత్యక్షం కావడంతో జనం కోకొల్లలుగా చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మామునూర్ పోలీస్ లు అక్కడికి చేరుకొని అఘోరితో మాట్లాడే ప్రయత్నం చేసిన ఏలాంటి స్పందన లేకపోవడంతో ట్రాఫిక్ నియంత్రణ చేసేపనిలో పడ్డారు. ఉన్నట్టుండి అఘోరి నాగసాదు కాలినడకన రంగశాయిపేట పేట మీదుగా వరంగల్ కు బయలుదేరడంతో అధిక సంఖ్యలో భక్తులు, ఆసక్తిగా చూస్తూ జనం వెంబడించారు. ఈ సమయంలో కొంత మంది ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఒక్కసారిగా వరంగల్–ఖమ్మం దహదారిపై వాహనాలు,జనంతో నిండిపోయింది. ట్రాఫిక్ నియంత్రణ చేయడానికి పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా నగర ప్రజలు,యువత ఆసక్తిగా సెల్ఫిలు దిగుతూ,ఫోటోలు తీస్తు వెంబడిచ్చారు.అఘోరి నాగసాదు వరంగల్ భద్రకాళీ అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గోవిందరావుపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ శబరిష్



## రైతులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి హామీ

గోవిందరావుపేట, నవంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): ఖరీఫ్ పంటలలో భాగంగా వరికోతలు నడుస్తున్నందున గోవిందరావుపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్పీ శబరిష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఎస్పీ రైతులతో మాట్లాడుతూ దళారీలకు పంట అమ్మకూడదని ప్రభుత్వం సూచించిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని దళారీల చేతిలో ఎవరు మోసపోవద్దని రైతులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు, రైతులకు భరోసా కల్పిస్తూ కొనుగోలు కేంద్రంలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీస్ అధికారులు జిల్లా అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేస్తారని, ఏదేని సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, సీఐ



పస్రా గద్ద రవీందర్, ఎస్సై పస్రా అచ్చ కమలాకర్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా గండ్ర జన్మదిన వేడుకలు

భూపాలపల్లి రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత సత్యనారాయణ పుట్టినరోజు పురస్కరించుకొని అనేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలిపారు .ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే తీర్చే విధంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, పైడిపల్లి రమేష్, కౌన్సిలర్లు కురిమిళ్ళ శ్రీనివాస రజిత, చల్లా రేణుక, పిల్లలమర్రి నారాయణ శారద, ముంజాల రవీందర్, పానుగంటి శ్రీనివాస్ హారిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి అశోక్ గౌడ్,బౌతు రాజేష్, బేతల్లి మధుకర్ రెడ్డి, గురిజాల రవీందర్,కంచర్ల సదానందం,నగునూరి రజినీకాంత్, ఓ కుమారస్వామి,వెంకీ యాదవ్,నాగపురి సమ్మయ్య,భూమయ్య,బౌతు విజయ్,నగవత్ నాను నాయక్,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బుగులోని వెంకన్నని దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ గండ్ర దంపతులు



రేగొండ ,నవంబర్15(మేజర్ న్యూస్ సూర్య): బుగులోని వెంకటేశ్వర స్వామిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జయశంకర్ భూపా లపల్లి జిల్లా భారస జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దర్శించు కున్నారు. జాతరకు వచ్చిన గండ్ర దంపతులకు భారస పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మెట్ల వద్ద ఉన్న స్వామి వారి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్ట కింద ఉన్న శివాలయంలో శివలింగానికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గండ్ర దంపతులకు భారస నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యకులు ఈర్ల వెంకటస్వామి, మాజీ బుగులోని జాతర చెర్మెన్ గోపు రాంరెడ్డి, యువ నాయకులు కట్ల నితిన్ రెడ్డి, లాంచని శివ, ఊకంటి వీరా రెడ్డి, కూతురు గోపి, బజారు సుధాకర్ రెడ్డి, ఆకుల రమేష్, మంచోజు లక్ష్మణ మూర్తి, జక్కుల రాజయ్య, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.





## కుల గణనను సర్వేలో వివరాలు నమోదు చేసుకోండి

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

### జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్

### సామాజిక కుల గణన సర్వే పై డిబిఎఫ్ ప్రచారం

ఆత్మకూరు నవంబర్ 15, (సూర్య న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్య, ఉపాధి సమగ్ర కుటుంబ కుల గణన సర్వే లో తమ వివరాలను నమోదు చేసుకొవాలని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ఆత్మకూర్ మండల కేంద్రం లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చుంచు రాజేందర్, మాదాసి సురేష్ లు మాట్లాడుతూ కుల గణన సర్వే తమ సామాజిక,ఆర్థిక, రాజకీయ, భూమి,ఉపాధి,విద్య రిజర్వేషన్ ల వల్ల లబ్దిపొందున వివరాలు రాయించుకొవాలన్నారు. భూమి లేకపొవడం,భూమి వుండి పట్టాలు లేకపొవడం ,అసైన్డ్ భూముల అన్యాక్రాంతం వివరాలని విధిగా నమోదు చేయించుకొవాలన్నారు. 56 వ చివరి ప్రశ్నలో దళిత కుటుంబాలు ఎదుర్కున్న కుల వివక్ష,దేవాలయాల ప్రవేశాల నిరాకరణ నమోదు చెయించాలన్నారు. గ్రామాల నుండి అంతరాష్ట్ర పరిధిలో వలసలు వెళ్ళె వారి వివరాల కాలములో చేర్చాలని కొరారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,గిన్నారపు శ్రీకాంత్, మాదాసి కిరణ్,సుధాకర్,మాజీ సర్పంచ్ సాంబయ్య,గుండాల అర్జున్,మోహన్,మోహన్ రెడ్డి, కుణాకర్,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపిని బలోపేతం చేయాలి

### ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసాల రాజేంద్రప్రసాద్



కాటారం, నవంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: గ్రామస్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలని ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసాల రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి క్రియాశీలక సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మన భాస్కర్ రెడ్డి, గంట అంకయ్య, బొంతల రవి, వేముల లింగయ్య, పర్వతాలు యాదవ్ , సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పెస గ్రామ పంచాయతీ లకు గుర్తింపు

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 15 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని జకారం గిరిజన గౌరవ దినోత్సవ సమా రోహము భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని జకారం ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీలో జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులు గా మహబూబాబాద్ పార్ల మెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జాతీయ ఎస్సీ ఎస్టీ కమిసన్ సభ్యులు హుస్సేన్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మీశ్రా గార్లు హాజరైనారు. భగవాన్ బిర్సా ముండా దేశంలోని ఆదివాసీ ప్రాంతాలకు స్వయం పాలన కొరకు బ్రిటీష్ పాలకుల పై విరోచిత పోరాటం చేసి వీరమ రణం పొదరన్నారు. ఈ జయంతి సందర్భంగా ఆదివాసీల అభివృద్ధి కొరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలు ప్రారంభించారన్నారు. ఈ





వేడుకలలో ములుగు జిల్లాలోని ఏజెన్సీ గ్రామ పంచాయతీ లను ఉత్తమ గ్రామ పంచాయతీ లుగా గౌరవ పెద్దలు సన్మానించారు. ఉత్తమ పంచాయతీ లుగా మంగపేట మండలం అఖినేపల్లి మల్లారం, గోవిందరావుపేట మండలం పస్రా, ములుగు మండలం రాయిని గూడెం గ్రామాలు 100 శాతం ఆధార్, 100 శాతం ఓడిఎఫ్ జనధన్ ఖాతాలు, ఆయుషమాన్ భారత్ లాంటి కార్యక్రమా లలో ప్రజలను సమీకరించుకొని గ్రామ సభల ద్వారా అవగాహన కలిపించిన గ్రామ పెద్దలను, పంచాయతీ కార్యదర్శులను, పెస మొబిలైజర్లను, గౌరవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఒంటెరు దేవరాజు పెస కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, గ్రామ పెద్దలు పోతుబోయిన వెంకటేశ్వర్లు, వజ్జ లక్ష్మయ్య, పాయం నారాయణ, పంచాయతీ కార్యదర్శులు శరత్, ఆమనీ, గుంట శ్రీతేజ, మొబిలైజర్లు డబ్బుల ముత్యాల రావు, మడి సాయిబాబు, వజ్జ రాజు, తదితరులు పాల్గొన్నారు





## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడిని సన్మానించిన గ్రామస్తులు



కాటారం, నవంబర్ 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామానికి చెందిన తోటపల్లి సడవలి కుమారుడు రాజబాపు ఇటీవల ప్రకటించిన గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందారు. దీంతో గ్రామస్తులు రాజబాపును శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ డాక్టర్ ఎస్ .శ్యామ్ మాట్లాడుతూ రాజబాపు ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అలాగే ఉద్యోగ వృత్తిలో మచ్చలేని ఉత్తమ ఆఫీసర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలోని యువత రాజబాపును ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులను చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు. ప్రతి విద్యార్థి అంకితభావంతో చదువుతూ తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, సమ్మయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యం లో కళజాత



నర్సంపేట నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): ఆదివాసి యోధుడు బీర్సా ముండా 150వ జయంతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా అధికార లాంఛనాలతో జరుపుతున్న సందర్భంగా తెలంగాణ సాంస్క ృతిక సారథి నర్సంపేట నెల్లుట్ల సుమన్ టీం ఆధ్వర్యంలో పట్టణం లోని కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆది వాసీ యోధుడు బీర్సా ముండా , కొమరం భీమ్ ల వీరత్వాన్ని తెలిసే పాటలను ఆలపిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, శ్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి, ఆదివాసి గిరిజన బిడ్డలు హాజరయ్యారు. ఈ కళజాత కళాకారులు యోచన, గాదెపాక బాబు పడిదం రాజేందర్, తాళ్ల సునీల్, బరిగల రవీందర్ పాల్గొన్నారు.

# క్రైమ్ రేట్ మరింత తగ్గించాలి

### మామునూరు ఏసిపి బి.తిరుపతి

గీసుగొండ నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): క్రైం రేటును తగ్గించే విధంగా పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలని మామునూరు ఏసిపి బి.తిరుపతి అన్నారు.శుక్రవారం గీసుగొండ పోలీస్స్టేషన్ను ఆయన తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు.పోలీస్స్టేషన్లో ఉన్న రికార్డులను,నామినల్ రోల్స్ పరిశీలించి హెచ్ఆర్ఎంఎస్ తనిఖీ చేసి డ్యూటీల ప్రకారం





నామినల్ రోల్లో ఉండాలనిసూచించారు. పోలీస్స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని అడిగి తెలుసుకు న్నారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు.రౌడీలు,సంఘ విద్రోహశక్తులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు.చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచి వారి కదలికలను గమనించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.అనంతరం పోలీస్స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.సీఐ ఏ.మహేందర్,ఎస్ఐ కె.కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ 4 ఉద్యోగం సాధించిన పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్

చెన్నారావుపేట నవంబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): గ్రూప్ 4లో పంచాయతీ కార్యదర్శి రాగి రాజ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సాధించాడు. చెన్నారావుపేట మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన రాగి రాజ్ కుమార్ 2018లో బిసి స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందాక 2019 లో జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాన్ని సాధించాడు.2019 నుండి 5 సంవతరాల పాటు 16 చింతల్ తండాలో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగ భాద్యతలు నిర్వహించి సాధారణ బదిలీలలో భాగంగా జులై 2024లో జీడిగడ్డ తండ గ్రామ కార్యదర్శిగా బదిలీ పై వచ్చి పంచా యతీ కార్యదర్శిగా విధులను నిర్వర్తిస్తున్నాడు. అంతేకాక కోనాపురం ఇన్చార్జి గ్రామపంచాయతీ కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నాడు. గ్రూప్ 4 సర్వీసు ఉద్యోగాల కోసం డిసెంబర్ 1 న ఉద్యోగ ప్రకటన 2022లో వెలువడింది. 2023 జులై 1 న రాత పరీక్ష కు హాజరై పరీక్షను రాశాడు. ఈ నెల 14న విడుదలైన గ్రూప్ 4 ఫలితాలలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ గ్రూప్ 4లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం



సాధించడంతో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, తోటి పంచాయతీ కార్యదర్శులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఖబడ్దార్ రాజయ్య ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడు

**కడియం కుటుంబాన్ని విమర్శించే స్థాయి నీకు లేదు**

**కోనాయిచలం భూముల సంగతి మరిచిపోయావా**

**గతంలో నియోజకవర్గంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదు**

**బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య**




స్టేషన్ ఘనపూర్, నవంబర్15,మేజర్ న్యూస్(సూర్య):ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంపీ కడియం కావ్య కుటుంబాన్ని విమర్శించే స్థాయి బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు లేదనిబ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య విమర్శించారు.శుక్రవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎల్లయ్య మాట్లాడారు.పేదల పక్షాన ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజయ్య అవాక్కులు చెవాక్కులు పేలడం విడ్డురంగా ఉందన్నారు.నీతి, నిజాయితీకి మారుపేరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బురద చల్లడం దొంగే దొంగ దొంగ అన్నట్లున్నది రాజయ్య తీరు అని ఎద్దేవా చేశారు. ముప్పారంలోని అటవీ శాఖ, అసైన్డ్ భూములను కడియం శ్రీహరి అల్లుడు నజీర్ కబ్జా చేశాడని ఆరోపణలు చేస్తున్న రాజయ్య ఆధారలుంటే నిరూపించాలని డిమాండ్ చేశారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య భర్తయైనప్పటికి నజీర్ సౌమ్యుడని ఏ ఒక్క రోజుకూడా ఎవరిని నొప్పించలేదని పేర్కొన్నారు.రాజయ్యఉప ముఖ్యమంత్రి అయిన వెంటనే జఫర్గఢ్ లోని సర్వే నెంబర్ 192 లో గల 24.22 ఎకరాల కొనాయిచలం భూములను కబ్జా చేసి నీకు చెంచాగిరి చేసే వారి పేర్లమీద చేసిన విషయం మరిచిపోయి గురువిందలా మాట్లాడం హాస్యాస్పదమన్నారు. మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి మాట్లాడుతూ రాసలీలల రాజయ్య గత పదేళ్లలో నియోజకవర్గంలో అవినీతి,పదవులు అమ్ముకోవడం, కోలాటాలు తప్ప నీవు చేసిన అభివృద్ధి ఏమిలేదని విమర్శించారు.రాష్ట్రానికి తొలి ఉప ముఖ్యమంత్రినని చెప్పుకొనే నీవు ఆరునెలల్లోభర్తరఫ్ అయిన తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రివి నీవేఆ విషయాన్ని మరిచిపోయి మాట్లాడం సిగ్గు చేటన్నారు.జఫర్గఢ్ మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ ఛైర్మెన్ నూకల ఐలయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి మచ్చలేని నాయకుడని రాజయ్య మీడియా సమావేశాలు పెట్టి దుర్మార్గంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.తప్పుడు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు తరిమి కొడుతారని హెచ్చరించారు.తనఉనికిని కాపాడుకోవడానికి రాజయ్య తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు.నీకు రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్పార్టీని విమర్శించే హక్కు నీకు లేదన్నారు. కాంగ్రెస్ లో గెలిచి అంగన్వాడి పోస్టులను డబ్బులు తీసుకున్న నీచమైన చరిత్ర రాజయ్యదని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీఎక్కడ సస్పెండ్ చేస్తుందోనని నీవు ఉద్యమం ముసుగులో పార్టీ మారావని ఉద్యమ ఊపులో, టిఆర్ఎస్ గాలిలో ఎమ్మెల్యేగా గెలిచావన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియోషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న మాట్లాడుతూ కడియం శ్రీహరి రాజయ్య లాగా పదవులు, పథకాలు అమ్ముకోలేదన్నారు.కడియం శ్రీహరి కంటే ముందే నువ్వు కాంగ్రెస్ లోకి వస్తానంటే మహిళలు, కాంగ్రెస్ నాయకులు పార్టీలోకి తీసుకోవద్దని ధర్నా చేసింది గుర్తు లేదా అని ప్రశ్నించారు.కబ్జాలు చేసింది ఎవరో , అరాచకాలు చేసింది ఎవరు నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. స్టేషన్ ఘనపూర్ లో సర్పంచ్ గా ఉండి నీ తమ్ముడు చేసిన అరాచకాలు అందరికీ తెలుసనిఆరోపించారు. చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్ మాట్లాడుతూ దళితుడై ఉండి దళితుల వద్ద నుంచి దళిత బంధు కమిషన్ తీసుకున్న నీచపు చరిత్ర రాజయ్యదన్నారు.

నీవు నీతి వంతునివైతే కేసీఆర్ నీకు టిక్కెట్టు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.మరోసారి కడియం కుటుంబం గురించి తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ రాజయ్య నిన్ను గ్రామాలలో తిరగకుండా తరిమికొట్టడం ఖాయమన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ ఛైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గుర్రం రాజు,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,జిల్లా నాయకులు బూర్ల శంకర్,కొలిపాక సతీష్,రాజేష్ నాయక్,అంబటి కిషన్ రాజు,గాదె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ జన్మదిన వేడుకలు



## కోటంచలో దుప్పట్లు పంపిణీ చేసిన ఎన్ఎస్ఆర్

రేగొండ,నవంబర్15(మేజర్ న్యూస్ సూర్య) : మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని కొడవటంచ గ్రామంలో ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేసారు. కొడవటంచ ఆలయానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేరుకోవడంతో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో మహేష్ శాలువాతో సన్మానించి, కొడవటంచ ఆలయ జ్ఞాపికను అందజేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. నాయినేని సంపత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. గ్రామస్తులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పోటాపోటీగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా ఇంతటి అభిమానాన్ని చూపిన



ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కోటాంచ లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అవినీతికి పాల్పడనని, అవినీతికి పాల్పడ్డ వారిని క్షమించమని అన్నారు. కోటంచ అభివృద్ధికి 12 కోట్ల 15 లక్షల రూపాయలను మంజూరు చేయించాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, నాయకులు మూఢం ఉమేష్ గౌడ్, పొన్నం రవి, పత్తి ప్రభాకర్, ఇప్పకాల నరసయ్య, ముల్కనూరి బిక్షపతి, మేకల బిక్షపతి, సూరం వీరేందర్, సుదర బోయిన ఓం ప్రకాష్, మటిక సంతోష్, పాత పెల్లి సంతోష్, రాజేష్, శ్రీధర్, సతీష్, సుధాకర్, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ కౌండిణ్య మహర్షి జయంతోత్సవం



నర్సంపేట నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) : కార్తీక పౌర్ణమి రోజున జన్మించిన గౌడ కుల గోత్రం గౌడ వంశం మూల పురుషుడు కౌండిణ్య మహర్షి జయంతి , గౌడ కుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా గోపా అసోసియేషన్ అధ్యక్షుడు రామగోని సుధాకర్ గౌడ్, పట్టణ గోపా నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని పాపన్న సెంటర్లో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద శ్రీ శ్రీ శ్రీ కౌండిణ్య మహర్షి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ , సొల్తి సారయ్య గౌడ్ లు మాట్లాడుతూ ప్రతి యుగంలో ప్రకృతి వైపరీత్యాలు,భయంకరమైన విపత్తులువచ్చినప్పుడు మానవ వినాశనం, దైవ వినాశనం, వృక్ష వినాశనం నుంచి ప్రజల్ని కాపాడడం కోసం అవతరించిన పరమేశ్వర ప్రసాది శ్రీశ్రీశ్రీ కౌండిణ్య మహాముని దైవ గౌడ జాతి ఆవిర్భావానికి మూలపురుషుడు గౌడ గోత్రదారి నేటికీ ఏకకుల గోత్రనామ దయంతో దేశవ్యాప్తంగా గౌడ జాతి పిలవబడుతుందని తెలిపారు. కార్తీకమాసంలో గౌడ కుల గోత్ర పూజ, గౌడ కులదైవాలను ప్రసన్నం చేసుకొని అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సకల సంపదలతో గౌడ జాతి దేశవ్యాప్తంగా వర్ధిల్లేలా ఆశీర్వదించేటువంటి కార్తీక పౌర్ణమి పవిత్ర దినమే గౌడ్ ల ఆవిర్భావ దినం అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, కౌన్సిలర్లు శీలం రాంబాబు గౌడ్, గంప సునీత, గోపా నాయకులు ఇలాసరుపు నరేందర్ గౌడ్, గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్ ,తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, శీలం వీరన్న గౌడ్, గండి నర్సయ్య గౌడ్ ,కక్కెర్ల అశోక్ గౌడ్ ,గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్ ,బుర్ర వేణు గౌడ్, కొయ్యడి సనత్ కుమార్ గౌడ్ ,జూలూరి హరిప్రసాద్ గౌడ్,జూలూరి పురుషోత్తం గౌడ్, గండు రవి గౌడ్, కొంకేస కుమార్ గౌడ్, సోల్తి రాజు గౌడ్, సోల్తి విజయ్ గౌడ్, తోటకూరి సదానందం గౌడ్,అక్క పెల్లి శ్రీనివాస్ గౌడ్,గండి రాము గౌడ్,సుందరగిరిక్రాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం ... ప్రాణదాతలుగా నిలుద్దాం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### టేకుమట్లలో రక్తదానం శిబిరం

టేకుమట్ల నవంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుద్దామని,ప్రతి మూడు.నాలుగు నెలలకు ఒకసారి యువకులు,ప్రజలు రక్తదానం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ఆయన హాజరై రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన పుట్టినరోజు సందర్భంగా 100 మంది రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. జన్మదిన వేడుకలకు విచ్చలవిడిగా ఖర్చులు పెట్టే బదులు మా నాయకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారిని అభినందించారు. మీరు చేసిన రక్తదానం ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు ప్రయాణికులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ( ఐతు ) కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ , జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య , దొంతుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, మాదం కొమురయ్య, ఏఎంసి డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనేటి రమేష్, మండల నాయకుల బొల్లెపల్లి శ్రీకాంత్, వెల్లంపల్లి మాజీ ఎంపీటీసీ సంగి రవి, పోల్ దాసరి రాజేశం, కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడేపు సంపత్ కుమార్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








## రైతులని మోసం చేస్తే క్రిమినల్ కేసులు

### పత్తి దళారిపై క్రిమినల్ కేసు నమోదు

### సిఐ దగ్గు మల్లేష్



చిట్యాల, నవంబర్ 15 మేజర్ న్యూస్: ధాన్యం పత్తి కొనుగోలు తూకంలో అవక తవకలు పాల్పడి రైతులని మోసం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సిఐ దగ్గు మల్లేష్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ మాట్లాడుతూ మండల పరిధిలో సంబంధిత అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తూ క్వింటాకు 10 కిలోలు తక్కువ వచ్చే తూకం ఉపయోగిస్తూ పట్టుబడిన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన తూర్పాటి అశోక్ పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్లో లైసెన్సులు వ్యాపారస్తుల వద్ద అమ్మకాలు జరుపుకోవాలని సూచించారు. తూకం వేసే సమయంలో మోస పోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. సమావేశం లో ఎస్ఐ శ్రవణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


## బిర్సా ముండా జయంతి సందర్భంగా గ్రామసభలు

### పాల్గొన్న ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎంపీఓ అంబటి శ్రీధర్ రాజు

చెన్నారావుపేట నవంబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): జాతీయ గిరిజన నాయకుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని జన జాతీయ గౌరవ దినోత్సవ్ పేరుతో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ఆదేశాలతో చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ లో ఎంపీడీవో నల్ల శ్రీవాణి గ్రామసభను నిర్వహించారు.ఈ సమావేశం లో 50 మంది ప్రజలు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాల గురించి పరిసరాల శుభ్రత గురించి, స్వచ్ఛ భారత్ గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో రానున్న కాలం లో మంచి పనులు చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఎల్లాయగూడెం లో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు గ్రామసభను నిర్వహించారు. నిర్ణీత పద్ధతిలో ప్రతిజ్ఞ చేశారు. 50 మంది, ప్రజలు, మహిళలు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకొని ఎల్లాయగూడెం, పాపయ్యపేట, బోజేర్వు గ్రామాల మీదుగా నర్సంపేట ఆర్టీసీ డిపో నుండి బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. జల్లి, ఎల్లాయగూడెం, చెరువు కొమ్ము తండా, 16 చింతల్ తండా, గుండెంగ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామసభలో కోరుతూ నర్సంపేట ఆర్టీసీ డిపో అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నిట్టు, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.



# కలకలం రేపిన యువకుడి ఆత్మహత్య


पचास रुपये ₹.50 FIFTY RUPEES Rs.50
INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
T 699900
LICENSED STAMP VENDOR
MAHABUBABAD
ఖాళీ స్థల విక్రయ అగ్రిమెంట్ పత్రము
తేదీ: 01 అక్టోబర్ 2024 వ రోజున.
కొన్న వారు :- కుక్కముడి అనుష, భర్త:సురేష్, నివాసం:కంబాలపల్లి గ్రామం,బయ్యారం మండలం,మహబూబాబాద్ జిల్లా గారికి
అమ్మినవారు - నీలం రమేష్, తండ్రి:ఎల్లయ్య, నివాసం:గంధంపల్లి గ్రామం, బయ్యారం మండలం, మహబూబాబాద్ జిల్లా గారు
... సర్వే నెం. 59/6/1 లోని ఖాళీ స్థలం పూర్తి విస్తీర్ణం 150.00 చ.గ.లు కలదు. ...
... రూ. 5,300 /- ... విస్తీర్ణం 150.00 చ.గ.లకు రూ. 7,95,000 /-(అక్షరాల ఏడు లక్షల తొంబై ఐదు వేల రూపాయలు) ...
తేది:20-05-2024 తారీఖున రూ.4,00,000 /-(అక్షరాల నాలుగు లక్షల రూపాయలు) ...
రూ.2,00,000 /- (అక్షరాల రెండు లక్షల రూపాయలు) తేది: 20/06/2024 ...
తేది:1/10/2024 తారీఖున రూ.1,95,000 /- ...
తేది:01-10-2024 తో మొత్తం నగదు రూ.7,95,000 /-(అక్షరాల ఏడు లక్షల తొంబై ఐదు వేల రూపాయలు) ...
(అమ్మిన వారు)





### అనాధలుగా మారిన భార్యాబిడ్డలు

### సురేష్ మరణానికి కారకులైన వారిని విడిచి పెట్టొద్దు

### నిందితులను కఠినంగా

### శిక్షించాలని బంధువుల డిమాండ్

బయ్యారం నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని కంబాలపల్లిలో యువకుడి ఆత్మహత్య మండల వ్యాప్తంగా కలకలం రేపింది. కుక్కముడి సురేష్ పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ,మరణించడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం స్థానికంగా ఉన్న ఒక స్థలం విషయంలో రమేష్ అనే వ్యక్తి సురేష్ కు స్థలం అమ్మడని ఆ స్థలానికి సంబంధించిన డబ్బులు అడగడానికి పుల్లయ్యతో కలిసి ఇంటికి వెళ్లారని డబ్బులు రాబోయే వాయిదాకి ఇచ్చేస్తానని చెప్పడంతో ఇప్పటికే ఆలస్యమైంది డబ్బులు ఇస్తావా ఇవ్వవా అని దుర్భాషలాడుతూ సురేష్ పై దాడికి యత్నించారని అది చాలక దాంతో పాటు పలువురు వ్యక్తులను తీసుకొచ్చి సురేష్ ని ఈ రెండు రోజులలో చంపేస్తా వాడిని ఏం చేయాలో మాకు తెలుసు అనే విధంగా భయభ్రాంతులకు గురిచేసి అక్కడినుండి వెళ్లిపోయారు. మరికొన్ని రోజుల తర్వాత స్థల విషయంలో మరికొందరు వ్యక్తులు కలుగజేసుకొని ఆ ప్లాట్ ఎవరు అమ్మారు..? ఎందుకు అమ్మారు..? నీకెందుకు అమ్మారు..? ఆ స్థలం ఎవరిది అని సురేష్ ఇంటి మీదకి దాడికి వెళ్లారు, ఆ స్థలం నేను రమేష్ అనే వ్యక్తి దగ్గర కొన్నాను దానికి సంబంధించిన డబ్బులు కాస్త ఆలస్యమయ్యాయని దాని త్వరలో ఇస్తానని వాగ్దానం చేసిన వినిపించుకోకుండా మరి ఇష్టానుసారంగా మాట్లాడి నిన్ను త్వరలోనే నీ అంత చూస్తామని బెదిరించారని వారు తెలియజేశారు. ఇదే అంశంలో సురేష్ విధుల నిమిత్తం మహబూబాబాద్ వెళ్లిన సమయంలో కొందరు వ్యక్తులు ఇంటికి వెళ్లి సురేష్ ని ఈ రెండు మూడు రోజుల్లో ఏం చేయాలో అదే చేస్తాం తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని బెదిరింపులకు పాల్పడ్డారని వారు తెలియజేశారు.ఇవన్నీ తెలుసుకున్న సురేష్ ఇంటి మీదికి దాడికి ఎందుకు వచ్చారని ప్రశ్నించగా అలాగే వస్తాం మా డబ్బులు మాకు ఇవ్వాలి లేదంటే మా సంగతి తెలుసుగాని తీవ్ర పదజాలంతా బెదిరింపులకు పాల్పడ్డారని తద్వారా ఈ వేధింపులు తాళలేక సురేష్ అర్ధరాత్రి పురుగుల మందు తాగి బలత్కరణానికి పాల్పడ్డాడని చెప్పుకొచ్చారు. సురేష్ మరణానికి కారకులైన వ్యక్తులను ఎలాంటి పక్షపాతాలు లేకుండా వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబానికి తగు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

## అదృశ్యమైన యువతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



నెల్లికుదురు నవంబర్ 15 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని భగ్య తండా కుచెందిన యువతి అదృశ్యమై నట్లుఎస్సై రమేష్ బాబు తెలిపారు. వివరాలప్రకారం భూక్యఅనూష (20)శుక్రవారం ఉదయంసుమారు 6 గంటల ప్రాంతంలోఇంట్లో గొడవపడి బయటకు వెళ్లిందని,బంధువుల వద్ద వెతికిన తన ఆచూకీ తెలియలేదని అనూష తండ్రి అజ్మీర వెంకన్నఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.అదృశ్యమైన యువతి ఎవరికైనా కనిపిస్తేదగ్గరలోని పోలీస్ స్టేషన్ లోఅప్పగించాలని అన్నారు.

## మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



శాయంపేట, నవంబర్ 15, ( సూర్య న్యూస్)మండల పరిధిలోని 24 గ్రామాలలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో,హౌలయ అర్చకులు మార్త రాజకుమార్ సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వేదమంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు. సాయంత్రం ఆలయాన్ని దీపాలంకరణ చేశారు. ఆకాశదీపం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, భక్తులు పాల్గొన్నారు. పెద్దకోడెపాక గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అనుదీప్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## మండల ప్రెస్ క్లబ్ కమిటీ రద్దు




శాయంపేట,నవంబర్ 15,( సూర్య న్యూస్) : శాయంపేట మండల ప్రెస్ క్లబ్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి రంగు శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల సభ్యుల అభిప్రాయాల మేరకు కమిటీని రద్దు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులందరినీ కలుపుకొని అతి త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మండల ప్రజలు, అధికారులు, నాయకులు గమనించాలని కోరారు.

# మహారాష్ట్రలోని బీజేపీ ప్రచారంలో డాక్టర్ వన్నాల



### హింఘన్ ఘాట్ నియోజకవర్గంలో

### కార్యకర్తలతో కలిసి ప్రచారం

వరంగల్ ప్రతినిధి నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య)మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా 3 సార్లు హ్యాట్రిక్ గా గెలిచినా హింగన్ ఘాట్ నియోజకవర్గం అభ్యర్థి శ్రీ సమీర్ కునావర్ తో కలిసి వారితో పాటు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావుతో డా. వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గురునానాక్ జయంతి సందర్భంగా శ్రీ పంజాబీ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన శిబిరన్ని రక్తదాన శిబిరన్ని సందర్శించచారు. అనంతరం అయన మాట్లాడుతూ మహారాష్ట్రలో 5 గ్యారంటీలతో కాంగ్రెస్ మరో మోసానికి తెరలేపిందని ఈ సారి చేయిని నమ్మితే నట్టేట ముసుగుదేనని అన్నారు. దీనికి ప్రత్యేక సాక్షం తెలంగాణ రాష్ట్రం , కర్ణాటక రాష్ట్రలేనని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల దగ్గరకు వెళ్లి మోదీ యొక్క అభివృద్ధి పరిపాలన, కేంద్ర పథకాలను వివరిస్తుంటే ప్రజలు మోదీకి స్వచ్ఛందంగా స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రపంచం దేశాలే భారత దేశం వైపే చూసేలా ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి చేసారని ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైనా నాయకుడిగా నరేంద్ర మోదీ కీర్తించబడ్డారని అన్నారు. ఈ ప్రచారంలో గాడిపెల్లి రాజేశ్వర్ రావు, హింగన్ ఘాట్ నియోజకవర్గం వర్ద జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి రోజు ఐదు పదులు దాటిన మాలధారణలు



## గణనీయంగా మాలలు వేసుకుంటున్న కన్నె స్వాములు

## ఒక్క రోజే 500 మంది స్వాములకు మాల ధారణలు

## స్వామివారికి 20 లీటర్ల పంచామృతాలతో అభిషేకాలు

## ..ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ టీ ఆర్.బాలసుబ్రమణ్యశర్మ

వరంగల్ ప్రతినిధి నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మహానగరం శ్రీ భద్రకాళి ఆలయ సమీపంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప భక్త సేవాశ్రమములో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఒక్కరోజే 500 మందికి పైగా కన్నె స్వాములతో కలిసి స్వాములు మాలలు వేసుకోవడం జరిగింది. ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ టి.ఆర్. బాలసుబ్రమణ్య శర్మ గురుస్వామి ( సామవేద పండితులు ) నిర్వాహకులు అర్చకులు శ్రీ గణపతి శర్మ ఆధ్వర్యములో శుక్రవారం ఉదయము 3గంటల నుండి అయ్యప్ప స్వామివారికి 20 లీటర్ల పాలు,5 కేజిల పెరుగు, తేనె, చెక్కర,పసుపు, చందనం, కుంకుమ, విభూది, కొబ్బరిబొండం, పంచామృతాల విశేష ద్రవ్యములచే అభిషేకించి, గజమాలతో అలంకరించారు. భక్తుల ముద్ర మాలలకు పూజా కార్యక్రమాలు చేపట్టి ధూప, దీప, నైవేద్యములు విశేష మహా మంగళ కర్పూర హారతులు ఇచ్చి మాల ధారణలు చేశారు. ఈ సందర్భంగా సామవేద పండితులు బాలసుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ సుమారుగా 500ల మందికి పైగా అయ్యప్ప భక్తులు మాలాధారణలు వేసుకోవడం సంతోష దాయకం అన్నారు. ఎంత అయితే ఇష్టంతో మాలదారణలు వేసుకుంటున్నారో అంతే భక్తి శ్రద్ధలతో మండల పూజలు పూర్తి చేయాలని సూచించారు. శబరి యాత్ర అయ్యప్ప దర్శనం పూర్తయ్యేవరకు ఆ మణికంఠుని ఆశీస్సులు స్వాములకు ఉంటాయని అయ్యప్ప నామ స్మరణతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క పూజా కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించి అయ్యప్ప స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.



# కార్తీక మాసంవనభోజన కరపత్రం ఆవిష్కరణ





## వన భోజన కార్యక్రమానికి పద్మశాలీలు కదిలి రావాలి

## మార్కండేయులు ఆశీస్సులు

## పొందడం పద్మశాలీల బాధ్యత

## సామూహిక కార్యక్రమాలే కుల సంఘానికి గుర్తింపు

## పట్టణ పద్మశాలి సంఘం గౌరవ

## అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రతినిధి నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) ఈనెల 24న ఖిలా వరంగల్ వాకర్స్ గ్రౌండ్లో కార్తీక మాసం సందర్భంగా నిర్వహించబోయే వనభోజనం కార్యక్రమాలకు గ్రేటర్ వరంగల్ పట్టణ పద్మశాలీలు సకుటుంబ సమేతంగా రావాలని గ్రేటర్ వరంగల్ పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం పద్మశాలి కళ్యాణ మండపం చార్బోలి ఆవరణలో జిల్లా పద్మశాలి సంగం సమావేశం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేంద్ర ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా కుసుమ సతీష్ బాబు పాల్గొని పద్మశాలి సంఘం నాయకులతో కలిసి కార్తీక మాసం వనభోజన కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 24 ఆదివారం రోజున కిలా వరంగల్ వాకర్స్ గ్రౌండ్ లో పద్మశాలి కార్తీకమాస వనభోజనాలు నిర్వహించడం జరుగుతున్నది. గత ఏడు లాగానే ఈ సంవత్సరం కూడా ఉమ్మడి జిల్లా పద్మశాలి కుల బాంధవులందరూ ఈ యొక్క కార్తీక మాస వనభోజనాలకు తరలి రావాలని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సినీ కళాకారులచే ప్రదర్శనలు మార్కండేయ పూజలు అభిషేకాలు ఉసిరి పూజలు దీపోత్సవం జరుగుతాయని తెలిపారు. కుల బాంధవులు ఈ వేడుకల్లో పాలుపంచుకొని మార్కండేయని ఆశీస్సులు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు డి.ఎస్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, రాష్ట్ర పోపా అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు బేసి అశోక్, ఉపాధ్యక్షులు బైరి శ్యాంసుందర్, చిప్ప వెంకటేశ్వర్లు. మాచ కుమార్ స్వామి, పట్టణ పద్మశాలి నాయకులు గడ్డం భాస్కర్, ధర్మపురి రాజా గోవిందు, గారు బాసాని శ్రీనివాస్ గారు. బైరి మురళి కృష్ణ, తాళ్ల సమ్మయ్య, తుమ్మ రమేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, చిలువేలు రాజేందర్, కూచన క్రాంతి, నందాల చందర్ బాబు, తదితర నాయకులు కుల బాంధవులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ జాతీయ పురస్కారం అవార్డు గ్రహీత చాడ తిరుపతిరెడ్డి

## మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## అవార్డు అందుకున్న చాడ





పరకాల రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్: 14వ తేదీ గురువారం బాలల దినోత్సవం మరియు జవహర్ లాల్ జయంతిని పురస్కరించుకొనితెలంగాణ సారస్వతి పరిషత్ , హైదరాబాద్, లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం మనం ఫౌండేషన్ వారు రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు మరియు ప్రావీణ్యత కలిగిన వారిని గుర్తించి అవార్డు గ్రహీతలుగా ఎంపిక చేయడం జరిగింది. దానిలో భాగంగా హనుమకొండ జిల్లా నడికుడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి చేసిన సేవలను గుర్తించి వారిని అవార్డు అందుకోవడానికి ఆహ్వానించారు.వారి ఆహ్వానం మేరకు గురువారం సాయంత్రం ఫౌండేషన్ వారు మరియు పలువురు సినీ ప్రముఖుల చేత చర్లపల్లి మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ నేను అందించిన సేవలను గుర్తించి మనం ఫౌండేషన్ వారు ఈ అవార్డు అందజేయడం చాలా సంతోషకరంగా ఉందని ఈ అవార్డు అందజేసిన మనం ఫౌండేషన్ వారికి మరియు సినీ ప్రముఖులకు మేధావులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అవార్డు గ్రహిత చాడ తిరుపతి రెడ్డికి పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.


# మంచి సేవా తత్పరుడు సత్తన్న



మొగుళ్ల పల్లి నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ) నిరంతరం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మంచి సేవా తత్పరుడు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని , ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని , సత్తన్న వీరాభిమాని బొల్లపల్లి రాములు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో వినూత్నంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే నిరంతరం కోరుకుంటున్న ఎమ్మెల్యే కలకాలం చల్లగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భూపాల్ పల్లి నియోజకవర్గం లోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి వార్డ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అని అన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేయడం తో పాటు , ప్రజల వెన్నంటి ఉండి ప్రజా బాగోగులు చూడాలని కోరారు.

## నర్సక్కపల్లి నాగదేవుని ఆలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు హెూమాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ గౌడ్**





పరకాల రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్: నడి కూడ మండలం నర్సక్కపల్లి గ్రామం లో కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం తాళ్ల పెల్లి వజ్రమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని నాగదేవుని ఆలయం వద్ద కార్తీక పౌర్ణమి హెూమ గుండాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నడికుడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి బుర్ర దీప దేవేందర్ గౌడ్ పాల్గొని. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హెూమ గుండాలు కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ కోమల, తాళ్లపల్లి వసంత, తాళ్లపల్లి కళ్యాణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర సురేందర్ గౌడ్, జీజ బాయ్ మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపటి నుంచి సిపిఎం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలు

డోర్నకల్ నవంబర్ 15: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండల కేంద్రంలో బిషప్ అంజయ్య పంక్షన్ హాల్ నందు రేపటి నుంచి సిపిఐ(యం) మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలు నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కమిటీ ప్రకటించింది. కార్మికుల పోరాటాలకు కేంద్రమైన డోర్నకల్ లో రెండు రోజుల పాటు జరిగే మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం రూపం రచించనున్నట్లు తెలిపారు.

# విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు



**అందుబాటులో ఉన్న రేబిస్ టీకాలు**

**-డిసెంబర్ 10 లోగా 108 అంబులెన్స్**

**- డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య**

శాయంపేట,నవంబర్15,( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని పి హెచ్ సి లో వైద్య సిబ్బంది ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విధులు నిర్వర్తించాలని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య వైద్య సిబ్బంది ని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్ర ప్రాంగణాన్ని పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల కోసం ఆన్లైన్లో ఇండెంట్ పెట్టాలని సూచించారు. పిహెచ్సి పరిసరాలు శుభ్రంగా లేవని, పంచాయతీ సెక్రటరీ రత్నాకర్ కు ఫోన్ చేసి మల్టీపర్పస్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు. పి హెచ్ సి లో ముగ్గురు సూపర్వైజర్లు, ఐదుగురు హెల్త్ అసిస్టెంట్లు, పల్లె దావఖాన లో ఐదుగురు డాక్టర్లు ఉన్నారని, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, కొత్త రిక్రూట్మెంట్ తో వారి నియామకం చేపడతామని అన్నారు. ఆకస్మిక తనిఖీలతో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తామని అన్నారు. ఫ్యామిలీ ప్లానింగ్ సర్జన్లు లేరని, డాక్టర్లు కూడా దీని పై శ్రద్ధ చూపకపోవడం, ట్రైనింగ్ తీసుకోక పోవడంతో, క్యాంపు షెడ్యూలు ఇవ్వడం మానివేసామని తెలిపారు.ఎక్కువగా ట్యూబెక్టమి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో పి హెచ్ సి లలో రేబిస్ వ్యాక్సిన్ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలోని 6 పీ హెచ్ సి లను 24/7 రాత్రి వేళల్లో కూడా వైద్య సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.2019 లో శాయంపేట పిహెచ్ సి లో చివరి డెలివరీ జరిగిందని, క్వాలిఫైడ్ సిస్టర్ లు ఉన్నా కూడా డాక్టర్ల సలహాతో డెలివరీ చేయవచ్చని అన్నారు. జిల్లాలోని 74 సబ్ సెంటర్లకు నూతన భవనాలు పూర్తి చేయడానికి 23 న సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 10 నాటికి శాయంపేటకు 108 అంబులెన్స్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఆశా కార్యకర్తలు వైద్య సేవలకు మూల స్తంభాలని, వారు సక్రమంగా పనిచేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం నాటి గుర్తులను చెరిపేస్తున్నారు ..!

**కాసుల కోసం కట్టమైసమ్మను కమ్మేశారు**

**కాకతీయుల చరిత్రకు పట్టిన చీడపురుగులు వీళ్లు**

**ఈ పాపం ఊరికే పోదు**

**ఈ దుస్సాహసానికి పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి**

**భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేయాలని గ్రామస్తులు డిమాండ్**



బయ్యారం నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం పరిధిలోని ఎంతో విశిష్టత కలిగిన బయ్యారం పెద్ద కట్టపై గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధులకు కోసం తవ్వకాలు జరిపాలనే వార్త మండల ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపాటు గురి చేసింది. స్థానికుల కథనం ప్రకారం రాత్రి 12 గంటల సమయంలో గుప్త నిధుల కోసం సాక్షాత్తు కట్ట మైసమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసి తవ్వకాలు జరిపారని ఆ తవ్వకాలలో ఎలాంటి నిధులు బయటపడడంతో ఆ వ్యక్తులు అక్కడి నుండి పరారయ్యారని తెలియజేశారు. ఎంతో ఘనమైన చరిత్ర గలిగిన బయ్యారం పెద్ద చెరువు నాటి కాకతీయుల కాలనికి ప్రతీక బయ్యారం పెద్ద చెరువు అలాంటి చెరువు కొందరు చీడపురుగుల వల్ల ఈ దుస్థితి ఏర్పడుతుందనుకోలేదాన్నారు ఆ చెరువు ద్వారా ఎన్నో వ్యవసాయ పంటలు బాటసారుల దాహార్తిని తీర్చిందని అలాంటి చెరువుపై వెలసిన కట్ట మైసమ్మ గుడిని సైతం పగలగొట్టి కొందరు దుర్మార్గులు ఇలాంటి దుస్సాహసాలకు పాల్పడం ఎంతో నీచమైన చర్య అని స్థానిక ప్రజలు మండిపడ్డారు. ఈ నిధుల కోసం ఎవరైతే తవ్వకాలు జరిపారో వారు మహా పాపం చేసుకున్నారని ఈ పాపం ఊరికే పోదని కచ్చితంగా భవిష్యత్తులో దీనికి తీవ్ర పరిణామాలు అనుభవించాల్సి వస్తుందని ఆ కటమైసమ్మ తల్లి వారికి శిక్ష వేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఏడు ఎంతో భక్తి చేతులతో కట్ట మైసమ్మకు పూజలు చేస్తూ వర్షాలు దండిగా కురిసి పచ్చని పైరు బండలతో సిరిసంపద కురవాలని భక్తులందరూ వనభోజన కార్యక్రమాలు చేసుకుంటారని అలాంటి భక్తుల మనోభావాలు దెబ్బతీయడం ఆ వ్యక్తులకు మహా శాపం గా మారుతుందని స్థానికులు హెచ్చరించారు. ఇలాంటి దుర్మార్గాలకు ఒడికట్టే మహా పాపులను గుర్తించి భవిష్యత్తులోని ఇలాంటి చర్యలకు పాలు పడకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు..

# వర్గీకరణ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ**

**సర్వపూర్ లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా దండు సిద్ధార్థ**



పరకాల రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులుమందకృష్ణ మాదిగా పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ గ్రామాన వివరిస్తూ మాదిగల ఆత్మ గౌరవ ప్రతీక ఎస్సీ వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తూ మాదిగల మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రూప్ వన్ .గ్రూప్ టు . గ్రూప్ త్రీ.గ్రూప్ ఫోర్త్.ఉద్యోగ నియామకాల భర్తీ వర్గీకరణ అనంతరమే ప్రకటించాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం నడికుడ మండలం సర్వాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా దండు సిద్ధార్థ.ఉపాధ్యక్షుడిగా దొమ్మాటి రమేష్ మాదిగ.ప్రధాన కార్యదర్శిగా దండు రాజశేఖర్ మాదిగ.కార్యదర్శిగా దండు బాబు మాదిగ.ప్రచార కార్యదర్శిగా దండు చందు మాదిగ.గౌరవ సలహాదారులుగా దండు మొగిలి మాదిగ.దండు సురేష్ మాదిగ.దండు సుధాకర్ మాదిగ.లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సహా చట్టంపై దరఖాస్తు చేసుకున్న సమాచారం ఇవ్వని అధికారులు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

శాయంపేట, నవంబర్ 15, ( సూర్య న్యూస్ ) : ప్రభుత్వ పాలనలో పారదర్శక కోసం హో ప్రభుత్వం తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టానికి అధికారులు తూట్లు పొడుస్తూ సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగరి సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ శాయంపేట ఎంఈఓ కార్యాలయంలో జూలై 27న సహా చట్టం కింద దరఖాస్తు చేయగా, 60 రోజులు గడిచిన సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వటం లేదని, దీంతో హనుమకొండ డిఈఓ కార్యాలయంలో అప్పీలు చేశానని తెలిపారు. 30 రోజుల తర్వాత అప్పీలేట్ అధికారి తిరిగి అదే దరఖాస్తును మళ్లీ ఎంఈఓ కార్యాలయానికి బదిలీ చేస్తూ లేఖ పంపించారని, నెలలు గడిచిన సమాచారం ఇవ్వకుండా దరఖాస్తుదారులని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సి ఉండగా, అధికారులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. అప్పీలేట్ అధికారి నుండి సమాచారం రాకపోతే రాష్ట్ర సమాచార కమిషన్ను ఆశ్రయించాల్సి ఉంటుందని, కమిషనర్ విచారణ చేపట్టి సమాచారం ఇప్పిస్తారని సహచటంలో స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు సమాచారాన్ని ఇవ్వడంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసి మూడు నెలలు గడుస్తున్న కార్యాలయాలకు బదిలీ చేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప సమాచారం ఇవ్వడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారులపై చర్య తీసుకోవాలని, రాష్ట్ర సమాచార కమిషన్ను ఆశ్రయిస్తున్నట్లు సాంబయ్య తెలిపారు.



## ఎమ్మెల్యే గండ్ర కు శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి



మొగుళ్ల పల్లి నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) భూపాలపల్లి నియోజకవర్గఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి.జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్ముకున్న వారి కోసం నిరంతరం కష్టపడే తత్వం కలిగిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , ఆ దేవుని దీవెనలతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.అయన వెంట పర్లపల్లి గ్రామ మాజీ సర్పంచి ఓదెలు తదితరులు పాల్గొన్నారు

# నోవా అగ్రీ గ్రూప్ వారి సూపర్ లావా 5జి ప్లస్







### - అధిగ దిగబడులు సాధించండి

మరిపెడ,నవంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామపంచాయతీ మోర వెంకన్న వ్యవసాయ క్షేత్రంలోని మిరపను ఆశించే పురుగులను పైమూడుతా కింది ముడత వారి తోటను కాపాడుకోవడానికి నోవా అగ్రీ కంపెనీ వారి సూపర్ లావా 5జి వాడి పంటను రక్షించుకున్నానని తెలిపారు. శుక్రవారం నోవా అగ్రి గ్రూప్ వారు సూపర్ లావా 5జి వాడిన వ్యవసాయ క్షేత్రం పరిశీలనలో భాగంగా ఏరియా మేనేజర్ లూనావత్ శీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి చుట్టుపక్క ప్రాంత రైతులు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా నోవా అగ్రి గ్రూప్ వారి రీజనల్ మేనేజర్ ఏ అనిల్ కుమార్ మాట్లాడుతూ నోవా సూపర్ సూపర్ లావా 5జి వాడడంతో వాటి వల్ల ఉపయోగాలను రైతులకు తెలియపరుస్తూ ఈ మందు వాడటం వల్ల కీటకాలు,తెల్ల దోమ,పచ్చ దోమ,పచ్చ పరుగు లద్దె పరుగు,తెల్లనల్లి, ఎర్ర నల్లి,పూర్తిగా నివారించి మొక్క రోగ నిరోధిక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని అన్నారు.నోవా సూపర్ లావా 5జి పిచ్చకారి చేయడంతో రైతు సంతోష పడ్డారని అన్నారు.అనంతరం రైతు మోర వెంకన్న మాట్లాడుతూ మిరప పంట లోని అన్ని రోగాలకు గాను ఈ మందు పిచ్చకారి చేయడంతో రైతు లాభదాయకం సాధించవచ్చని అలాగే మిరప పంటలు వచ్చే అన్ని రోగాలకు నివారించవచ్చని అదిగ దిగుబడి సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ ఆఫీసర్ చందు,శేఖర్, బిక్షపతి ఫెర్టిలైజర్ ప్రోప్రేటర్ మాలోతు తిరుపతి,లక్ష్మీ రైతు నేస్తం ప్రోప్రేటర్ ప్రభాకర్, చుట్టుపక్క గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు




## 108 దీపాలతో శివునికి అలంకరణ

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 15, మేజర్ న్యూస్(సూర్య):కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా మారుతి హెూమ్స్ అపార్ట్మెంట్ నందు సారిక -సాయి కృష్ణ బ్లాక్ లో నిర్వహించిన కార్తీక దీపోత్సవం

## పోరాట యోధుడు బిర్సా కు నివాళులు అర్పించిన ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ






కొత్తగూడ నవంబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య)నవంబర్ 15న బిర్సా ముండా జయంతి సందర్భంగా కొత్తగూడ మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారిగుమ్మడిలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎం ఈ వో మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో విస్మరించబడిన ఆదివాసీ యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం సముచితంగా ఉందని బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా పాటించడం అందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు సిద్దబోయిన బిక్షం, వనప్రేమి డాక్టర్ పుల్సం సాంబయ్య, గట్టి సమ్మయ్య, సి ఆర్పీ మంకిడి ఉపేందర్, వీరలక్ష్మీ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు దారులకు ఉచిత వైద్య పరీక్షలు

శాయంపేట, నవంబర్ 15, ( సూర్య న్యూస్) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో లేబర్ కార్డు దారులకు శుక్రవారం ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్, కరిష్మలు 60 మందికి బిపి, షుగర్, థైరాయిడ్, కిడ్నీ, లివర్, ఈసీజీ వంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాయంపేటలో సుమారు 2000 పైగా లేబర్ కార్డుదారులు ఉన్నారని, పలుమార్లు రక్త పరీక్షల శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందజేశామని తెలిపారు. ఇంకా 755 మందికి పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. కార్మికుల ఆరోగ్యం కాపాడడమే ధ్యేయంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, రక్త నమూనాలు సేకరించి రిపోర్టులు అందజేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన వారు కూడా మరలా నిర్వహించే శిబిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు.



## శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో పోతురాజుల పునఃప్రతిష్ఠ, మహాయజ్ఞం విజయవంతం చేయండి

**- బబ్బూరి శ్రీకాంత్ గౌడ్**



దేవరుప్పుల నవంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆర్థిక సహాయంతో గౌడ గ్రామ పెద్ద గుంటి చిన్న గుంటి గౌడ పెద్దమనుషుల సౌజన్యంలో పురోహితులు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ ఆదివారం రోజున జరిగే పోతురాజుల పునఃప్రతిష్ట, మహా యజ్ఞం కార్యక్రమాన్ని గౌడ సామాజిక వర్గం గ్రామ ప్రజలు ప్రముఖులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నామని బబ్బూరి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించాలని పెద్దమాడుర్ గ్రామ పెద్ద గుంటి చిన్న గుంటి గౌడ యువసేన సభ్యులు మనవి చేస్తున్నామని తెలియజేశారు.

## దీపాల కాంతులతో సరికొత్త శోభ సంతరించుకున్న దేవాలయాలు

**ఘనంగా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకపౌర్ణమి వేడుకలు**





నెల్లికుదురు నవంబర్ 15 మేజర్ న్యూస్(సూర్య) కార్తీక పౌర్ణమి వేడుకలలో భాగంగామండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వేద పండితులువెలకూచి వెంకటేశ్వర్ శర్మ,చంద్రప్రకాష్ లవేదమంత్రో చరణలతోఅభిషేకాలు,అర్చనలతో మార్మోగాయి.భక్తులుపెట్టిన కార్తీకదీపాల వెలుగులోస్వామివారు కన్నుల పండుగగా కనులవిందుగ దర్శనమిచ్చారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి కావడంతోఉదయంవేకువ జామునుండేభక్తులు ఆలయానికి తండోపతండాలుగా చేరుకొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# బిఎన్అర్ కెఎస్ జిల్లా కమిటీ సమావేశం



## సంఘ బలోపేతం కోసం కృషి చేయాలి

**వరంగల్ జిల్లా కమిటీ**

వరంగల్ ప్రతినిధి నవంబర్15 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్, ములుగు జిల్లా ఇంచార్జి వేములకోండ సంపత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరూ కార్మికుల హక్కుల కోసం ఏకం కావాలని కోరారు.ప్రతి కార్మికుడు సంఘ సభ్యత్వం కల్గి ఉన్నప్పుడే ఆ సంఘ బలోపేతం తో ప్రతి కార్మికుడు సంక్షేమ ఫలాలు పొందుతారు అని అన్నారు.అనంతరం బిఎన్ఆర్ కెఎస్ సంఘ నియమ నిబంధనలు పాటించాలని జిల్లా కమిటీ సమక్షంలో తీర్మానించారు.ప్రతి నెల 15వ తారీకు ఉదయం 11 గంటలకు జిల్లా కమిటీ సమావేశం ఉంటుంది కావున సభ్యులందరూ తప్పకుండా హాజరు కావాలని కోరడం జరిగింది.అలాగే ఒకటో తారీకు రోజు పనులు బంద్ పాటించాలని స్థానిక సంఘ నిబంధనల మేరకు నియమాలు పాటించాలని తెలిపారు.వలస కార్మికుల వలన స్థానికంగా ఉన్న కార్మికులకు ఉపాధి కోల్పోవడం జరుగుతుందని అన్నారు.స్థానిక సంఘం వారు నిర్ణయించిన రేట్ల ప్రకారం వలస కార్మికులు పనిచేయాలని లేనియెడల తగు చర్యలు తీసుకుంటామని బి.ఎన్.ఆర్ కేస్ వరంగల్ జిల్లా కమిటీ తెలియజేశారు.ఈ సమావేశానికి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ సుల్తాన్ సాదిక్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగినేని కృష్ణ, ప్రచార కార్యదర్శి అరుణ్ రెడ్డి,జిల్లా నాయకులు సూర పాపయ్య,కొర్రె రాజు,ఇజ్జగిరి సారంగం,గద్దల యాదగిరి, చిలువేరు కుమార్ స్వామి,ఐత స్వామి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఇనపరాతి గుట్టలకు ప్రభుత్వానికి సంబంధమే లేదు-ఎన్నారై రామిరెడ్డి



## సమస్యను రాజయ్య పరిష్కరిస్తే ఇంతవరకు వచ్చేది కాదు

**ఎంపీ భర్త నజీర్ కు ఈ భూములతో సంబంధం లేదు**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్**

ధర్మసాగర్ నవంబర్ 15 (మేజర్ న్యూస్)బీ మండలంలోని ఇనుపరాతి గుట్టకు ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని ఎన్నారై రామిరెడ్డి అన్నారు. ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ తో కలిసి శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎన్ఆర్ఐ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముప్పారంలో పెట్టిన విలేకరుల సమావేశం లో కడియం శ్రీహరికి అల్లుడైన నజీర్ పై రాజయ్య మాట్లాడిన తీరును వారు ఖండించారు. ఈ సమావేశంలో ఇటబరాతి గట్ల భూములపై అవగాహన రాహిత్యంగానే రాజయ్య మాట్లాడుతున్నట్టుగా నేతల ఆరోపించారు. తెలంగాణ పాస్ బుక్కులుండి రైతుబంధు తీసుకున్న రైతులంతా ఎన్నారై తో కలిసి మా భూములు మాకే కావాలంటూ కోరారు. ఈ సందర్భంగా 19 67 నుండి ఇనుప రాతి గుట్టలను కేంద్ర ప్రభుత్వానికి ఎవరు అప్ప చెప్పలేదని అయినప్పటికీ గుట్టలు మావే అంటూ ఫారెస్ట్ అధికారులు రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫారెస్ట్ అధికారులు ఒక గూగుల్ మ్యాప్ తయారు చేసుకొని ఆ మ్యాప్ ద్వారా సర్వే చేస్తున్నామని చెప్తూ భూములను వేరే వ్యక్తులకు అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశం లో మాట్లాడిన నాయకులంతా కడియం శ్రీహరి అల్లుడైన నజీర్ కు ఎలాంటి సంబంధం లేదని ఖండించారు. రాజయ్య కడియం శ్రీహరి లు వ్యక్తిగతంగా విమర్శించుకోవాలి తప్ప రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రెస్మీట్లు పెట్టరాదని వారు కోరారు. రాజయ్య వారి అనుచరులు మరోసారి ఈ భూముల విషయంలో మాట్లాడితే గ్రామాలకు రానివ్వమని మాజీ ఎంపిటిసి పెద్ది శ్రీనివాస్ అన్నారు. చివరి దశలో సర్వేలు జరుగుతుండగా మా నోట్లో రాజయ్య మట్టి కొట్టొద్దని కోరారు.

**రైతు మల్లయ్య**

ఈ భూమి విషయంలో 20 17 నుండి పోరాటం చేస్తున్నామని మేమంతా ఈ భూములను కొనుగోలు చేసి సాగు చేసేవారమేనని గతంలో రైతుబంధు తీసుకున్నామని మా భూములు మాకు ఇప్పించాలని కోరారు.

**రైతు నారాయణ**

దొరవారి నుండి 2015లో నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేశామని గతంలో సాగు చేసినప్పుడు మాకు ఏమీ కాలేదని ఇప్పుడు మాత్రం మా భూమి పైకి ఫారెస్ట్ వాళ్ళు రానివ్వడం లేదని ఆరోపించారు. రైతు కృష్ణయ్య ఏడు ఎకరాల భూమిని కొనుగోలు చేసినప్పటి నుండి నేటి వరకు ఫారెస్ట్ వాళ్ళు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.


**రైతు శ్యామల మహేందర్ రెడ్డి**

శ్యామల వారి కుటుంబం పేరు మీద దాదాపు 100 ఎకరాల వరకు గతంలో ఉండేదని వారంతా 150 సంవత్సరాలుగా సాగు చేసుకున్నారని తెలిపారు. ఇట్టి భూములను ఈ ప్రాంత రైతులకు కుటుంబ సభ్యులు అమ్ముకున్నారని వారి పట్ట భూముల్లోనే ఉన్నారని తెలిపారు. ఈ విషయమై డాక్టర్ రాజయ్య ఆరోపణలు సరైనవి కాదని ఆరోపణలు వెనక్కి తీసుకోకపోతే టిఆర్ఎస్ పార్టీ వారిని గ్రామాలకు రాకుండా అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు రమేష్, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, రమేష్, రాజయ్య, మాజీ ఎంపిటిసి పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# భీముని పాదం జలపాతాన్ని అభివృద్ధికి సహకరిస్తా







## జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్

గూడూరు,నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ) జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ మండలంలోని భీముని పాదం జలపాతాన్ని శుక్రవారం రోజున సందర్శించారు ఉన్నత అధికారులతో అభివృధి పై సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ భీముని పాదం నుంచి జలధారగా వచ్చే నీటి ద్వారా నిత్యం పర్యాటక ప్రాంతంగా ఉన్న జలపాత అభివృద్ధికి సహకరిస్తామని, స్థానికుల కథనం ప్రకారం మహాభారత సమయంలో పంచ పాండవుల్లో ఒకరైన మహా పురుషుడు భీముడు ఈ అటవీ ప్రాంతంలో సంచరించారని అతని పాదాల మీద నీరు ప్రవహిస్తుందని సూర్యుడు ఉదయించినప్పుడు అస్తమించేటప్పుడు నీరు ఇంద్రధనస్సు రంగులలో ప్రకాశిస్తుందని వేసవికాలంలో కూడా భీముని పాదం పర్వతం పై నుండి దేవుని పాదం మీదుగా నీరు ప్రవహిస్తూనే ఉంటుందని చుట్టూ అందమైన పర్వత ప్రాంతాలు పచ్చదనంతో మనసును ఇట్లే ఆకర్షించే ప్రకృతి అందాలతో ప్రతి సంవత్సరం లక్షల మంది పర్యాటకులు సందర్శిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ, ఎంపీడీవో, వీరస్వామి, ఎమ్మార్వో శ్వేత, ఐటీడీఏ ఇరిగేషన్ అగ్రికల్చర్, పంచాయతీరాజ్ శాఖ ఉన్నత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ఘరానా దొంగ అరెస్ట్




## 169.81 గ్రాముల బంగారం
## 157 గ్రాముల వెండి సెల్ ఫోన్ స్వాధీనం.
## దొంగను పట్టుకున్న సీఐ.ఎస్ఐ.లను
## అభినందించిన డిసిపి రవీందర్

పరకాల రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్:పరకాల పోలీసులు శుక్రవారం సిఐ క్రాంతి కుమార్.ఎస్సైలు రమేష్ .శివకృష్ణ. పోలీస్ సిబ్బందితో కలిసి వెల్లంపల్లి రోడ్డు పురపాలక సంఘం పరిధి రాజపేట బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా టూ వీలర్ పై వస్తున్న ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసు వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతడిని పోలీసులు చాకచౌక్యంగా పట్టుకొని విచారించగా అతని పేరు మిరియాల భాస్కర్.తండ్రి పేరు నాగమల్లు.వయస్సు 30 వడ్డెర కులం గ్రామం పలివెల్పుల మండలం హనుమకొండ చెందిన వ్యక్తి గా అతను ఒక ఘరానా దొంగగా గుర్తించడం జరిగింది. అతన్ని పోలీసులు విచారించగా తన తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవారిని కూలి పనుల ద్వారా వచ్చే డబ్బులు తన కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల తో దొంగతనం చేసి సులువుగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో దొంగతనాలు చేస్తున్నానని తెలియజేశారు. ఘరానా దొంగ భాస్కర్ కు పెళ్లి అయిన తర్వాత తల్లిదండ్రులు చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు మరిన్ని ఎక్కువ కావడంతో పలు ఏరియాలలో పగటిపూట ఎవరు లేని సమయంలో ఇండ్లలో దొంగతనాలు చేయడం జరుగుచున్నదని పోలీసులకు వెల్లడించారు. అనంతరం పోలీసులు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈస్ట్ జోన్ డిసిపి “రవీందర్” పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిసిపి రవీందర్ మాట్లాడుతూ.మిరియాల భాస్కర్ అనే వ్యక్తి ఒక ఘరానా దొంగ ఇతడిపై హనుమకొండ.గూడూరు .కేశవపట్నం.మంతిని. జమ్మికుంట. కాలేశ్వరం.పోతకపల్లి.ఏరియా పోలీస్ స్టేషన్లలో ఇతడిపై పై పలు దొంగతనాల కేసులు ఉన్నాయి . దొంగతనమే కుల వృత్తిగా ఎంచుకున్న నిందితుడు మిరియాల భాస్కర్ పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో పదవ నెల 23వ తేదీ ఒక ఇంట్లో ఎవరు లేని సమయంలో పగటిపూట దొంగతనం చేసి బంగారు ఆభరణాలు మరియు వెండి పట్టగొలుసులు దొంగిలించుకుపోయి అందులో ఒక నక్లీసు తన అక్క అయిన రాజేశ్వరికి ఇచ్చి మిగిలిన వాటిని భూపాలపల్లి వైపు తీసుకెళ్లి ఎవరికైనా అమ్ముకుందామని వెళుతుండగా రాజపేట శివారులో పోలీసు వారు పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

.270/24.331(3). 305 బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద లో కేసులు నమోదు చేసి అతని వద్ద నుండి బంగారు ఆభరణాలు వెండి వస్తువులు టూ వీలర్ ఒక సెల్ ఫోన్ స్వాధీన పరచుకోవడం జరిగింది అని తెలిపారు. అతని వద్ద నుండి 169.81 గ్రాముల బంగారం వీటి విలువ సుమారు 6,80,000 రూపాయలు 157 గ్రాముల వెండి పట్టగొలుసులు సుమారు పదివేల రూపాయలు మొత్తం ఆరు లక్షల 90 వేల విలువచేసే ఆభరణాలు స్వాధీన పరుచుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలియజేశారు. ఘరానా దొంగను చాకచౌక్యంగా పట్టుకున్న సీఐ క్రాంతి కుమార్ .ఎస్సైలు రమేష్.శివకృష్ణ.లను డిసిపి రవీందర్.ఏసిపి కిషోర్ కుమార్ .అభినందించారు..

## టారో కంపెనీ ఆధ్వర్యంలో మెకానిక్ మీట్

## అవగాహన సదస్సు




పరకాల రూరల్ నవంబర్ 15 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో విక్రం ఎలక్ట్రికల్స్ డీలర్ ఆధ్వర్యంలో టారో టెక్సమో కంపెనీవారు మెగా మెకానిక్ మీట్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా సేల్స్ మేనేజర్ కరీముల్ల.బ్రాంచ్ మేనేజర్ చంద్రప్రకాష్. హాజరై మెకానిక్ లకు మెకానిక్ టిప్స్ వారి వృత్తిలో నైపుణ్యంపెంపొందించుకునేందుకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో,సీనియర్ సేల్స్ ఆఫీసర్ మహేష్, అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్ మల్లికార్జున్, సర్వీస్ ఇంజనీర్ రాజేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతరలో వైద్యశిబిరం ఏర్పాటు

## సందర్శించిన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి

## మురళిధరరావు



కురవి నవంబర్ 15,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలం కందికొండ లో కార్తీక పౌర్ణమి రోజున ప్రతి ఏటా నిర్వహిస్తున్న కందగిరి లక్ష్మీ నరసింహస్వామి జాతర లో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు.శిబిరాన్ని వైద్య ,ఆరోగ్యాధికారి మురళిధర రావు పర్యవేక్షించారు.జాతర ముగిసే వరకు భక్తులకు వైద్యసేవలు అందించాలనిసిబ్బందికి సూచించారు.ఈసంధర్భంగా వారి వెంట మండల వైధ్యులు విరాజిత,సురేందర్,సంధ్య,నిఖిల,జాన్సి,పారిమెడికల్ సిబ్బంది ,ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా కార్తీక పౌర్ణమి వేడుకలు



డోర్నకల్ నవంబర్ 15: మేజర్ న్యూస్ (సూర్య)కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్రలతో ఎంతో వైభవంగా జరిగాయి.ఈ పవిత్ర పుణ్యదినాన నదులు,వాగుల వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేసి సమీపంలోని శివాలయాల్లో కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యక పూజలు నిర్వహించారు.కార్తీక పౌర్ణమి రోజుల మహావిష్ణువు మత్స్ అవతారాన్ని పొందిన రోజు తో కాబట్టి నది స్ననాలు ఆచరించిన భక్తుల నదిలో దీపాలను వదిలారు.హర హర మహాదేవుడు శంకరుడి అనుగ్రహం కోసం మహిళలు 365 ఒత్తులు వెలిగించి దీపారాధన చేశారు. డోర్నకల్ మండల అమ్మపాలెం గ్రామంలో సూమారు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం, మున్నేరు వాగు సమీపంలోని శివాలయంలో భక్తలు అర్చనలు అభిషేకాలులో చేసారు. దీంతో మండల కేంద్రంలో ఉదయంమే కోలాహల వాతావరణం సతరించుకుంది.

## కన్నులపండువగా కార్తీక పౌర్ణమి వేడుకలు



డోర్నకల్ నవంబర్ 15: మేజర్ న్యూస్ (సూర్య)కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్రలతో ఎంతో వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర పుణ్యదినాన నదులు,వాగుల వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేసి సమీపంలోని శివాలయాల్లో కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజుల మహావిష్ణువు మత్స్ అవతారాన్ని పొందిన రోజు తో కాబట్టి నది స్ననాలు ఆచరించిన భక్తుల నదిలో దీపాలను వదిలారు. హర హర మహాదేవుడు శంకరుడి అనుగ్రహం కోసం మహిళలు 365 ఒత్తులు వెలిగించి దీపారాధన చేశారు. డోర్నకల్ మండల అమ్మపాలెం గ్రామంలో సూమారు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం, మున్నేరు వాగు సమీపంలోని శివాలయంలో భక్తలు అర్చనలు అభిషేకాలులో చేసారు. దీంతో మండల కేంద్రంలో ఉదయంమే కోలాహల వాతావరణం సతరించుకుంది.

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా..! కేసు నమోదు



దేవరుప్పుల నవంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలో ఇసుక అక్రమ రవాణా పోలీసులకు తలనొప్పిగా మారింది. మండలంలోని పెద్దమడూరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను శుక్రవారం ఉదయం 11:00 గంటల సమయంలో స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ట్రాక్టర్ తో సహ డ్రైవర్ ను కూడా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మట్టి, మొరం, రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమార్కులకు ఎస్ఐ హెచ్చరించారు. ఎస్ఐ వెంట పోలీస్ కానిస్టేబుల్ లు యాకేష్,మసూద్ లు ఉన్నారు.



**ఎమ్మార్పీఎస్, వి.హెచ్.పీఎస్, ఎం.ఎస్.పి వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ప్రియ శిష్యులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..**
**దేవరుప్పుల నవంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య):**

# భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వం-కార్యశాల



పెద్ద వంగర నవంబర్15 సూర్య మేజర్ న్యూస్ పెద్దవంగర మండల బిజెపి అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల సంస్థగత ఎన్నికల ఇంచార్జ్ సుంకరనేని కోటేశ్వరరావు , పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని తెలిపారు. ప్రపంచ అగ్ర దేశాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థ ను పటిష్టం చేసి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు అని వికసిత భారత్ లక్ష్యం గా మోడీ గారు నిరంతరం కృషి చేస్తున్నారు, బీజేపీ చేపట్టిన సభ్యత్వ నమోదు కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది అని తెలిపారుకాంగ్రెస్ పార్టీ అనేక ఉచిత పథకాలను, అమలు చేయలేని హామీలను ప్రజలు నమ్మడం లేదని ఈరోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనం అని, హర్యానా లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా,ఉచితానుచిత పథకాలు,ఎన్ని గ్యారెంటీలు ప్రకటించినా ప్రజలు బీజేపీ కి పట్టం కట్టి మరోసారి నరేంద్ర మోడీ గారి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు అని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని , బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్నిక త్వరగా పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ అధ్యక్షులు పల్లె కుమార్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీమ్ నారాయణ రమేష్ పాలకుర్తి షోషల్ మీడియా కో కన్వీనర్ కట్టొజ్ భాస్కర్ కోట కుమార్ జల్లం ఆనంద్ అన్వేష్ రవీందర్ బొమ్మేరా సంతోష్ తదితరులు పాల్గొన్నారు .

## కందికొండ జాతరలో,కురవి వీరభద్రుని ఆలయంలో ప్రముఖుల ప్రత్యేక పూజలు



కురవి నవంబర్ 15,మేజర్ న్యూస్ (సూర్య):కార్తీక పౌరమి పర్వదినాన ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించు కందికొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో,కురవి భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎంఎల్ఏ రామచందర్ నాయక్ దంపతులు మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, టూరిజం డెవలప్మెంట్ ఛైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్,కిసాన్ పరివార్ సిఇఓ డాక్టర్ వివేక్ లు పాల్గొన్నారు. స్వామి వారినిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోకాంగ్రెస్శ్రేణులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




## ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్

ధర్మసాగర్ నవంబర్ 15 (మేజర్ న్యూస్)బీ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు పై శ్రద్ధ ఆసక్తులు కలిగి ఉండాలని ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్ కోరారు. ధర్మసాగర్ మండలం కరుణపురం గ్రామంలో ప్రభుత్వ బీసీ జూనియర్ కళాశాల విద్యార్థులతో సైబర్ క్రైమ్, గంజాయి వంటి మత్తు పదార్థాలు, ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు విద్యార్థి దశలో వ్యసనాల బారిన పడితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఆయన తెలిపారు. విద్యార్థి దశలో చదువుపై శ్రద్ధ చూపిస్తూ పెద్దలను గౌరవించినట్లయితే సమాజంలో సముచిత స్థాయిలో ఉన్నతంగా ఉంటారని ఆయన సూచించారు. సైబర్ క్రైమ్ పై తల్లిదండ్రులను చైతన్యపరిచే విధంగా విద్యార్థిని విద్యార్థులు ఉండాలని ఆయన కోరారు. అనవసరమైన వారికి ఓటిపిలు చెప్పకుండా తమ నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను విద్యార్థులు చైతన్య పరచాలని ఆయన కోరారు. సెల్ ఫోన్ లలో అనేక అంశాలపై సంబంధం లేని వ్యక్తులు తారాసపడతారని వారందరికీ దూరంగా ఉండాలని ఆయన కోరారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను ఒప్పించి ద్విచక్ర వాహనాలపై తిరిగే ప్రయత్నం చేస్తారని తగిన వయసు వచ్చేవరకు ఇలాంటి వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. వాహనాలు నడిపే వయసున్న వారు కచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమాదాల బారిన పడరాదని సిఐ కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలను విధిస్తామని ఆయన తెలిపారు. ద్విచక్రవాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదని ఆయన హెచ్చరించారు. విద్యార్థిని విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ తో పాటు తల్లిదండ్రుల మాటలు విని చక్కగా చదువులపై శ్రద్ధ చూపించాలని సిఐ కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ జానీ పాష ఏఎస్ఐ రమాదేవి, హెడ్ కానిస్టేబుల్ సలీం, కానిస్టేబుల్ నగేష్, శ్రీనివాస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బీర్స ముండా 150 వ జయంతి



గూడూరు,నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలోనిమచ్చర్ల (పాటిమీది గుంపు)లో శుక్రవారం రోజున బీర్సా ముండా 150 వ జయంతిని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై బిర్సా ముండ చిత్రపటానికి పూలమాల అలంకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీర్సా ముండ(1875 - 1900 )భారతీయ అటవీ జాతుల స్వతంత్ర సమరయోధుడు జానపద గాయకుడు ఇతడు ముండా జాతికి చెందిన వారని 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్ అటవీ ప్రాంతాల్లో బ్రిటీష్ కాలంలో జరిగిన మిలీనియాన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని .22 ఏళ్ల వయసు 1897లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారని తద్వారా భారత స్వతంత్ర ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని అతడి గౌరవార్థం భారత పార్లమెంటులోనే సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటం ఉందని ఈ విధంగా సత్కరించబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న మండల కార్యదర్శి సుంఛ బాలయ్య ఉపాధ్యాయులు డి.ఎస్.పి మండల కన్వీనర్ జల్లి యాకయ్య ఈసం వెంకన్న ఈసం అశోక్ కొట్టం వెంకన్న ఈసం పాపారావు ఏకాంతం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూసాని రాము ను పరామర్శించిన తిరుపతిరెడ్డి



తొర్రూర్ నవంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూరు మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము రెండు రోజుల క్రితం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధి లోని అంబేద్కర్ థియేటర్ దగ్గర జరిగిన కుక్కల దాడి లో బైక్ పై కింద పడి రోడ్డు ప్రమాదం లో గాయపడి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో ఐ సి యూ లో చికిత్స తీసుకుంటున్న భూసాని రామును పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి.

# పుస్తకం ప్రియతమ నేస్తం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15,మేజర్ న్యూస్ (సూర్య):పుస్తకం ప్రియతమ నేస్తం " అని డిఈఓ వి. రాజేశ్వర్ అన్నారు.57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయం లో " పుస్తక ప్రదర్శన " ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ వి. రాజేశ్వర్ జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" .ఒక మంచి పుస్తకం ఓ మంచి మిత్రులతో సమానం, పుస్తకానికి మిత్రునికి అంతటి సాపత్యం,సాన్నిహిత్యం సాహితీ బంధం ఉందని మంచి మిత్రుడు ఉన్నవాడు తన స్నేహితునికి అపకారం తలపెట్టడని.అలాగే పుస్తకం కూడా కీడు చేయదని, విలువలు నేర్పిస్తుందని మార్గదర్శకంగా ఉంటుందని మానసిక పరిణతిని పెంపొందిస్తుందని ,కొత్త విషయాలు తెలియజేస్తుందని. సామాజిక అంశాలను నేర్పిస్తుందని అన్నారు. కాబట్టి పుస్తకం చదివే అలవాటు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒత్తిడి తగ్గించే దివ్య ఔషధం పుస్తక పఠనం అన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం ఆధ్యాత్మిక సాహిత్యం దేశ చరిత్రలు, పోటీ పరీక్షకు సంబంధించిన పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జి విజయేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్ , బొద్దుపల్లి భూలక్ష్మి అశోక్ ,అనిల్ , సతీష్ గ్రంథాలయ పాఠకులు సాహితీవేత్తలు పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన శివునిపల్లి విద్యార్థులు



స్టేషన్ ఘనపూర్, నవంబర్15,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ బేస్ బాల్ పోటీలకు శివునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారుఈ నెల 14 వ తేదీన హనుమకొండలోని జే ఎన్ ఎస్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల విభాగంలో బేస్ బాల్ క్రీడలలో ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపిక లలో జడ్పీహెచ్ఎస్ శివునిపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి, క్రీడా నైపుణ్యంతో రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులడు కుసుమ రమేష్ శుక్రవారం తెలిపారు. ఈ రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో బాలుర విభాగంలో దేవర చరణ్, గుగులోతు మధుసూదన్ 9వ తరగతి విద్యార్థులు బాలికల విభాగంలో బానోతు మని 10 వ తరగతి విద్యార్థిని ఉన్నారు.ఈ రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు ఈనెల 16 నుండి 18 వరకు నిర్మల్ లో జరుగుతాయని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జ్యోతి , పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్, ఇతర సభ్యులు , క్రీడా ప్రోత్సాహకులు ఎండి.దస్తగిరి అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే బేస్ బాల్ క్రీడలలో మంచి ప్రతిభను, క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని, పాఠశాలకు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈక్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయబృందం , గ్రామ పెద్దలు అభినందించారు.

# టి. బి క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం అందించుటకు దాతలు ముందుకు రావాలి

### డాక్టర్ జ్వలిత మెడికల్ ఆఫీసర్

పెద్ద వంగర నవంబర్ 15సూర్య మెజార్ న్యూస్పెద్ద వంగర లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ జ్వలిత మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొర్రూరు గారి చేతుల మీదుగా ఉచిత న్యూట్రిషన్ ఫుడ్ అందచేత ఈ సందర్భంగా డాక్టర్ జ్వలిత మాట్లాడుతూ తొర్రూర్ పెద్దవంగర మండలంలో క్షయ వ్యాధిగ్రస్తులను పేదరికంలో ఉన్న వారిని గుర్తించి వారికి పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించుటకు లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు . కుటుంబ పెద్దలుగా కుటుంబాన్ని పోషించే వారుగా వారికి క్షయ వ్యాధి కలిగినచో ఆ కుటుంబానికి ఉపాధి నష్టపోవును కనుక పేదరికంలో ఉన్నవారికి సాయ%శీ% అందించడానికి ముందుకు రావలసిందిగా అన్నారు.ఈ సందర్భంగా పెద్దవంగర లైన్స్ క్లబ్ ను అభినందించినారు. పెద్దవంగరలో ఎస్సీ కాలనీలో చిలుక సమ్మయ్యకు ఆరు నెలలకు సరిపడు న్యూట్రిషన్ కిట్టు సుమారు 3000 రూపాయలు విలువగల పోషకాలతో కూడిన బలవర్ధమైన ఆహారాన్ని అందిచారు.క్షయ వ్యాధిగ్రస్తులను వ్యాధి నిరోధక శక్తి పెంపొందించి త్వరగా వ్యాధి కోల్కోవడానికి ఈ పోషకాహారం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ




కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎదునూరు శ్రీనివాస్,కార్యదర్శి ఏదునూరు రేణుక, కోశాధికారి రాపోలు శ్రీనివాస్,జలగం సతీష్ బొమ్మెర కవిత,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి మహోత్సవం







పర్వతగిరి (నవంబర్ 15) సూర్యా న్యూస్ పర్వతగిరి మండలంలోని ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పర్వతాల శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు గ్రామాల నుండి భక్తులు దర్శనానికి విచ్చేశారు. సాయంత్రం సమయంలో అఖండ దీపాన్ని పర్వతాల శివాలయం పై భాగంలో ఉన్న చెన్నకేశ్వర స్వామి ఆవరణలో పర్వతగిరి మండలంలో అత్యంత ఎత్తైన గుట్ట పైన అఖండ దీపాన్ని శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెలిగించడం జరిగింది. మండలంలోని పలు గ్రామాల నుండి మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి దీపాన్ని వెలిగించుకుని తమ కోరికలను సమర్పించుకున్నారు. పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్ ఎంపీ ఓ శ్రీనివాస్ పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ ప్రత్యేకంగా దర్శనానికి విచ్చేశారు

# కనుల విందుగా.. భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధనలు







### ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

దేవరుప్పుల నవంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య):శివపార్వతులకు ఎంతో ప్రీతికరమైన కార్తీక పౌర్ణమిని శుక్రవారం దేవరుప్పుల మండల వ్యాప్తంగా భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షను చేపట్టి, పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు బారులుతీరారు. దీంతో మండల వ్యాప్తంగా ఆలయాల్లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులతో సందడి నెలకొంది. దీపాలంకరణతో ఆలయాలను ముస్తాబు చేయగా, ఆ ఆలయాలకు తరలివచ్చిన భక్తులు దీపాలు పేర్చి, శివపార్వతులను భక్తిశ్రద్ధలతో పూజించారు. కార్తీకమాసం పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (ఉప్పల మల్లన్న) దేవాలయం అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, భజనలు, అభిషేకాలు, దీపారాధన, ఆకాశదీప కార్యక్రమాలు వైభవంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# భగవంతుని ఆశీస్సులు అందరికి ఉండాలి



### అన్నదానం ప్రశంసనీయం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్ నవంబర్ 15మేజర్ న్యూస్, (సూర్య )తొర్రూర్ పట్టణంలో హరి హర క్షేత్రం లో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని స్వామి వారినీ దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేసి ,భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకొని అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూనియోజకవర్గ ప్రజలందరికీ కార్తీక క పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ ,స్వామి వారిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందని, భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో,సుఖసంతోషాలతో, సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు,దైవ అనుగ్రహంతో కార్తీకమాసం అందరి జీవితాలలో వెలుగులను నింపాలని ప్రార్థించినట్లు తెలిపారు,ఆలయ అభివృద్ధికి,సహ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లో మొట్ట మొదటగా పదునేట్టాంబాడి తో కూడిన ఆలయం ని భక్తుల దాతల సహకారం తో నిర్మాణం చేశామని, అంతేకాకుండా ప్రత్యేకంగా ఆదిదేవత, ప్రత్యర్థి దేవతా సమేత నవగ్రహ ఆలయం ను తెలంగాణా లో రెండవది నిర్మించామని, తెలిపారు. సామూహిక సత్యనారాయణ వ్రతం ని వోలెటి గీతచారి నిర్వహించారు.ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు బిజ్జాల వెంకటరమణ తో పాటు శుక్రవారం అన్నదాత చీదర వీరన్న మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, అయ్యప్ప భక్తులు వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు,ఆలయ అర్చకులు, రంజిత్ పొట్టి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.